ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

FRIDAY 10TH JULY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 114 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 10 జూలై 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :114 వెల : రూ. 3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 11న ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం



యాదగిరిగుట్ట,జూలై9 ఈనెల 11న యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు ఆలయ ఈవో భవాని శంకర్ వెల్లడించారు. గురువారం ఈవో కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తిరుమల తరహాలో ఆలయంలోని బంగారు వాకిలి వద్ద ఉదయం 11 .37 గంటలకు ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. అనం తరం ప్రెసిడెంట్ సూట్‌లో ట్రస్ట్ బోర్డ్ మొదటి సమా వేశం జరుగుతుందని వివరించారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్‌గా ఎం సత్యనారాయణ రెడ్డి , మరో ముగ్గురు సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యుల

మిగతా 2వ పేజిలో..

# 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థ

- దేశ ఆర్థిక వ్యవస్థలో 10శాతం వాటా సాధించేలా ప్రణాళికలు
- తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ఓఆర్ఆర్ లోపలున్న పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలింపు
- హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి తప్పించే చర్యలు
- ఇండియాస్ నెక్ట్స్- జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్ ప్రారంభంలో సిఎం రేవంత్



హైదరాబాద్,జూలై9 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థగా ఎదుగు తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. షాబాద్ మండలం సీతారాంపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియాస్ నెక్ట్స్- జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే.. స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పాం. ఏటా 1.10 లక్షల మంది యువత ఇంజినీరింగ్ పట్టాలతో బయటకి వస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు రావాలి. బ్లూకాలర్ ఎంప్లాయిస్‌లో కొత్త స్కిల్స్ పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని తెలిపారు. గతంలోనూ రంగారెడ్డి జిల్లా ప్రజల త్యాగాల వల్లే ఓఆర్ఆర్, పరిశ్రమలు వచ్చాయన్నారు. అత్యంత నివాస అనుకూల నగరాల జాబితాలో హైదరాబాద్ ముందుంటుంది. అయినప్పటికీ హైదరాబాద్‌ను కూడా కాలుష్య సమస్య వేధిస్తోంది. 1.34 కోట్ల మంది ఓఆర్ఆర్ లోపల నివసిస్తున్నారు. ఓఆర్ఆర్ లోపలున్న పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలని నిర్ణయించాం. పెరి అర్బన్ రీజియన్‌లో ప్రత్యేక

మిగతా 2వ పేజిలో..



# హరీష్ రావుపై కెసిఆర్‌కు నమ్మకం లేదు

- అందుకే మంత్రి పదవికి దూరం పెట్టారు
- ఎల్‌నినోపై కార్యాచరణ చేపడతున్నాం
- సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,జూలై9 ఇరిగేషన్‌లో హరీశ్‌రావు నిష్ణాతుడైతే వాళ్ల మామ కేసీఆర్ ఆయనను మంత్రి పదవి నుంచి మొదట్లో ఎందుకు తొలగించారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్‌రావుపై కేసీఆర్‌కు నమ్మకం లేకనే మంత్రి పదవి నుంచి తీసేశారని విమర్శించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్‌రావుకి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో వచ్చే వేసవి వరకు రిపేర్లు పూర్తి అవుతాయని తెలిపారు. బ్యారేజీలో డ్యామేజీల మరమ్మతులు చేయడానికి తాము చిత్తశుద్ధితో పని చేస్తున్నామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు

మిగతా 2వ పేజిలో..

# చర్చలు.. దాడులు!



హైదరాబాద్,జూలై9 మళ్ళీ దాడులు జరిగాయి. కాల్పుల విరమణతో మిగతా ప్రపంచానికి దక్కిన ఆ కాస్తంత ఉపశమనం లేకుండాపోతోంది. ఇరాన్‌లోని వందలాది లక్ష్యాలపై అమెరికా దాడులు చేసింది. ఇరాన్ పాలకులను దుష్టులనీ, దుర్మార్గులనీ విమర్శిస్తూ, అణుస్థావరాల సమీపంలో కూడా బాంబులు వేసి డోనాల్డ్‌ట్రంప్ తన ఆగ్రహాన్ని చాటుకున్నారు. ఒకపక్క చర్చలకు తలుపులు పూర్తిగా మూసేయకుండా, అమెరికా--ఇరాన్ మధ్య కుదిరిన అవగాహనకు మాత్రం ఇక కాలం చెల్లినట్టేనని అమెరికా అధ్యక్షుడు ప్రకటించారు. చమురు ఎగుమతులకు ఇచ్చిన ఆ తాత్కాలిక మినహాయింపులను రద్దుచేస్తూ, మరిన్ని ఆంక్షలతో, బోలెడన్ని దాడులతో ఇరాన్‌ను

మిగతా 2వ పేజిలో..



# వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నాం

- రెండున్నరేళ్లలోనే 35వేల కోట్లు రైతులకు అందచేత
- రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నాం
- బిఆర్ఎస్ పాలనలో క్రాప్ డ్యామేజ్‌కు కెసిఆర్ ఒక్క పైసా ఇవ్వలేదు
- ఖమ్మం పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

ఖమ్మం,జూలై9 కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రైతాంగానికి అవసరమైన సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందిస్తున్నామని పేర్కొన్నారు. గురువారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెంలో డిప్యూటీ సీఎం పర్యటించి

మిగతా 2వ పేజిలో..

# ఒకటికి ఒకటి కలిపితే పదకొండు.. ఆస్ట్రేలియాతో బంధంపై ప్రధాని మోదీ



హైదరాబాద్,జూలై9 భారత్, ఆస్ట్రేలియా మధ్య దృఢమైన దౌత్యబంధం ఉందని ప్రధాని మోదీ కామెంట్ చేశారు. ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య బంధంపై పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆస్ట్రేలియా పర్యటన నేపథ్యంలో ఇరు దేశాల బంధం మరింత బలోపేతమైంది. ఇరు దేశాలు పలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. మొత్తం 18 అంశాల్లో ఇరు దేశాల మధ్య సహకారం గురించి ఆస్ట్రేలియా, భారత్ ప్రధానులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఇరు దేశాల మధ్య దౌత్య బంధంపై పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.మెల్‌బోర్న్‌లోని కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ ఎన్నారైలపై ప్రశంసలు కురిపించారు. చక్కెరతో పాలు మరింత తీయగా మారినట్టు భారతీయులు అక్కడి సమాజంలో

మిగతా 2వ పేజిలో..

# ఉమ్మడి జిల్లాలో హాట్ టాపిక్‌గా కాంగ్రెస్ పంచాయితీ

- కొండా వర్సెస్, కడియం అన్నట్లుగా పరిస్థితులు
- మంత్రి పనితీరుపై కాంగ్రెస్ నేతలల్లో అసంతృప్తి





వరంగల్,జూలై9 ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ నేతల మధ్య కొనసాగుతున్న విభేదాలు జిల్లాలో అలజడి సృష్టిస్తున్నాయి. ఇప్పుడు కొండా వర్సెస్ కడియం లాగా పరిస్థితి మారింది. కొండా తీరుపైనా స్థానికంగా వ్యతిరేకత వస్తోంది. దేవాలయాలను గాలికి వదిలేశారని, అన్యాక్రాంత భూములపై చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్‌లోనే విమర్శలు ఉన్నాయి. ఇకపోతే తాజా వివాదం టీపీసీసీ దృష్టికి చేరాయి. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను బుధవారం కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం

మిగతా 2వ పేజిలో..

# బిఆర్ఎస్ ఖాతాలోని 1400 కోట్లు పంచాలి

- అమరలు కుటుంబాలకు పంచి నిజాయితీ చాటాలి
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత డిమాండ్

భద్రాద్రికొత్తగూడెం,జూలై9 బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోని రూ. 1,400 కోట్లు అమరుల కుటుంబాలకు పంచాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆ డబ్బు క్విడ్ ప్రోకో ద్వారా వచ్చింది కాదా?అని ప్రశ్నించారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెంలో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా

మిగతా 2వ పేజిలో..

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు చివరి లబ్ధిదారుని వరకు చేరేలా సమర్ధవంతంగా అమలు చేయాలి..

- ప్రతి రంగంలో నాణ్యత, పారదర్శకత, సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వాలి..
- రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా.



హనుమకొండ,జూలై9కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తు న్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరిం త సమర్ధవంతంగా అమలు చేసి వాటి ప్రయోజనాలు చివరి లబ్ధిదారుని వరకు చేరేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో హనుమకొండ, వరం గల్ జిల్లాల అధికారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ

మిగతా 2వ పేజిలో..

# 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థ

మాన్యుఫ్యాక్చరింగ్ జోన్లు ఏర్పాటుచేస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాజకీయంగా ఎన్ని ఆరోపణలు వచ్చినా తమ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని సీఎం అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉంటాయని, ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధికి అందరూ సహకరించాలని ప్రతిపక్షాలను కోరారు. అధికారం కోల్పోయిన బాధ ఉన్నా అభివృద్ధిని అడ్డుకోవద్దని, తమ ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్న సీఎం.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్నామని చెప్పారు. అందుకే ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న సుమారు 2,100 చ.కి.మీ. ప్రాంతాన్ని ఏరియాగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని తెలిపారు. అలాగే రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్ ప్రాంతాలుగా విభజించి సమతుల అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని వెల్లడించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ 10శాతం వాటా సాధించేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రజల సహకారంతో 2034 నాటికి రాష్ట్రాన్ని1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించాలంటే మెరుగైన మౌలిక సదుపాయాలు అవసరమని సీఎం అభిప్రాయ పడ్డారు. యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు, స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీతారాంపూర్‌లో సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్ ప్రారంభం కావడం సంతోషకరమని పేర్కొన్న సీఎం.. ఈ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వడంతో పాటు ఉపాధి కోసం వ్యాపార సముదాయాలు నిర్మించి అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా రైతులు చేసిన త్యాగాల వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందని సీఎం కొనియాడారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే బుద్వేల్ నుంచి కొడంగల్ వరకు 100 మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. సీతారాంపూర్‌లో నిర్మిస్తున్న ఆలయ ప్రారంభోత్సవానికి త్వరలో మరోసారి వస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజల సహకారంతో తెలంగాణను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# చర్చలు.. దాడులు!

దారికి తేవాలన్నది ఆయన ఉద్దేశం కావచ్చు. ఇందుకు ప్రతిగా అమెరికా ఆప్తమిత్ర గల్ఫ్‌దేశాల మీద దాడులు జరిపి ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంది. ఒకపక్క ఇరాన్ మతపెద్ద ఖమేనీ అంతిమయాత్ర సాగుతున్న తరుణంలో అమెరికా మళ్ళీ కయ్యానికి కాలుదువ్వింది. ఇరాన్ నాయకులంతా ఒకచోట చేరిన ఈ సందర్భంలో తాను తలుచుకుంటే ఒక్కదెబ్బతో అందరినీ చంపేయగలననీ, కోట్లాదిమంది ఇరానియన్ల వలబోత దొంగ ఏడుపనీ ఇటీవలే ఆడిపోసుకున్న ట్రంప్, ఇరాన్ ధిక్కారాన్ని చూసి సహించలేకపోతున్నట్టు ఉంది.సుదీర్ఘకాలం ఈ దాడులు కొనసాగుతాయని అమెరికా అధ్యక్షుడు అనక పోయినా, కుదిరిన ఆ బలహీనమైన ఒప్పందాన్ని ఇరుపక్షాలూ ఉల్లంఘించిన నేపథ్యంలో వాతావరణం మళ్ళీ ఉద్రిక్తంగా మారింది. హార్ముజ్ జలసంధిలో మంగళవారం మూడు చమురు ట్యాంకర్లపై ఇరాన్ జరిపిన దాడులు ట్రంప్ ఆగ్రహానికి కారణం కావచ్చును కానీ, ఒప్పందం కోసం ఇరాన్ తనను వేడుకుంటోందని అంతగట్టిగా చెబుతున్న ఇరాన్‌ను మళ్ళీ రెచ్చగొట్టి దూరంచేసే చర్యలకు ఎందుకు పాల్పడుతున్నారో అర్థం కాదు. ఖమేనీ పార్థివదేహాన్ని ఆయన స్వస్థలమైన మషద్‌లో ఖననం చేయబోతున్న తరుణంలో ఆ పట్టణానికి చేరుకోవడానికి ఉపయోగించే రెండు మార్గాలూ అమెరికా దాడుల్లో ధ్వంసమైనాయి. ఫిబ్రవరి 28న ఖమేనీపై అమెరికా జరిపిన దాడిలో దారుణంగా ధ్వంసమైన భవనం దృశ్యాలను ఇరాన్ ఈ సందర్భంలో విడుదల చేస్తూ, ఇప్పుడు అంత్యక్రియలకు ఆటంకం కలిగించేందుకే అమెరికా మళ్ళీ దాడులు జరుపుతోందని ఆరోపించింది. అమెరికా ఇజ్రాయెల్ ఏకకాలంలో ముప్పైఐదు క్షిపణులు ప్రయోగించి ఈ కాంపౌండ్‌ను నేలమట్టం చేశాయి. ఖమేనీ, ఆయన కుటుంబసభ్యులతో సహా నలభైమంది ఈ దాడిలో మరణించారు. సామాజిక మాధ్యమాల్లో విస్తృతప్రచారంలో ఉన్న ముప్పైఐదు సెకన్ల ఈ వీడియోపై అనేక వ్యాఖ్యలు వెలువడ్డాయి. ప్రాణానికి ముప్పు ఉన్నదని తెలిసి కూడా బంకర్‌లో దూరని ధైర్యశాలి ఖమేనీ అని కొందరు శ్లాఘిస్తూ, ట్రంప్ చర్యనొకదానికి దీనితో పోల్చారు. దాదాపు మూడున్నరవేలకోట్ల రూపాయలు విలువచేసే అత్యాధునిక బోయింగ్ జెట్‌ను ఖతార్ ట్రంప్‌కు బహూకరిస్తే, దానిని అత్యాధునిక భద్రతావ్యవస్థలతో మరింత కట్టుదిట్టం చేసి అధ్యక్షుడికోసం ఇటీవల ఉపయోగించడం ఆరంభించారు. ఈ కొత్త ఎయిర్‌ఫోర్స్ వన్‌లో టర్కీ చేరుకున్న ట్రంప్ తిరిగివస్తున్నప్పుడు మాత్రం లండన్ వరకూ పాతవిమానాన్నే వాడటం వెనుక ఇరాన్ భయం పనిచేసిందని ఓ ప్రచారం సాగుతోంది. ఇరాన్ హిట్‌లిస్టులో నేనే నంబర్ వన్ అని చెప్పుకున్న ట్రంప్, తనను ఎవరూ బెదిరించలేరని, తాను భయపడే రకం కాదని కూడా అన్నారు.ఒకపక్క ఇరాన్‌మీద మళ్ళీ దాడులకు దిగిన ఆయన, తనవల్లే ఎనిమిది యుద్ధాలు ఆగిపోయాయన్న పాతపాట కూడా అందుకున్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా కూలిన విమానం లెక్కలను నోటికొచ్చినట్టుగా చెప్పే ట్రంప్ ఈమారు వాటిని పదకొండుగా లెక్కగట్టారు. ఇది రెండువైపులా జరిగిన నష్టమా, ఏదో ఒక దేశానిదా అన్న స్పష్టత ఎప్పటిలాగానే కరువైంది కానీ, నోబెల్‌శాంతి దక్కని బాధమాత్రం ఆయనను ఇంకా వీడినట్టు లేదు. ఖమేనీ అంత్యక్రియలు ముగియగానే, శాంతిచర్చలు తిరిగి కొనసాగి, హోర్ముజ్, యురేనియం నిల్వలు ఇత్యాది కీలకమైన అంశాలపై ఇరుపక్షాలు అవగాహనకు రావాల్సి ఉంది. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో జూన్ 16న కుదిరిన ఎంవోయూ యుద్ధానికి కాస్తంత విరామం ఇచ్చి, అరవైరోజుల పాటు చర్చలు జరగడానికి రంగం సిద్ధంచేసింది. కానీ, ఒకపక్క చర్చలు జరుపుతూనే ఇప్పటికి మూడుసార్లు ఇరాన్‌మీద అమెరికా దాడులు చేసింది. యుద్ధంతో ఇరాన్‌ను లొంగదీయలేమని తేలిపోయినా కూడా దానిని అడపాదడపా రెచ్చగొడుతూ ట్రంప్ విచిత్ర విన్యాసాలు చేస్తున్నారు.

# వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నాం

పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చింతకాని మండలం జగన్నాధపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేబినెట్ మంత్రులు అందరినీ ఆహ్వానించామని పేర్కొన్నారు. పదేళ్ల పాటు పాలించిన బీఆర్‌ఎస్ రైతు భరోసాకు రూ.75 వేల కోట్లు ఖర్చు చేసిందని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాకు కేవలం రెండున్నరేళ్లలో రూ.35 వేల కోట్లను రైతులకు అందజేసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో క్రాప్ డ్యామేజ్‌కి ఒక్క రూపాయి కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల కోసం పని చేస్తోందని స్పష్టం చేశారు. రైతుభరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లో ఎనిమిది ఎకరాల చొప్పున పూర్తిస్థాయిలో అందరికీ రూ.8759 కోట్లు ఇచ్చామని వెల్లడించారు. రైతు ఆశీర్వాద సభలో మరో రూ.1900 కోట్లు రైతు భరోసాకు తొమ్మిది ఎకరాల నుంచి యాభై ఎకరాల వరకూ విడుదల చేయనున్నామని తెలిపారు. అన్నదాతలు రైతు ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మెగా రైతు మేళాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ల చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకరతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కల్పించడమే ఈ మెగా రైతు మేళా ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

మెగా రైతు మేళా ప్రాంగణంలోనే శుక్రవారం మధ్యాహ్నం రైతు ఆశీర్వాద సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ అభివృద్ధి చర్యలపై సీఎం రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, ఎస్‌ఆర్‌ఎస్పీ, కడెం వంటి ప్రాజెక్టులు ఇప్పటికీ బలంగా ఉన్నాయని, బీఆర్‌ఎస్ నిర్మించిన ప్రాజెక్టుల పరిస్థితి రాష్ట్ర ప్రజలకు తెలిసిందేనని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాకు గత ప్రభుత్వాలు తగిన నీటి వనరులు అందించలేదని, ఆ విషయాన్ని చరిత్రతో సహా నిరూపిస్తామని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రజలను మాటలతో మోసం చేసే పార్టీ అని, 2023 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ పార్టీ నేతలు జిల్లాల పర్యటనలు చేస్తూ విమర్శలు చేస్తున్నప్పటికీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదవుతోందని, రైతులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. తక్కువ కాలంలో దిగుబడి వచ్చే పంటలు, ఆరుతడి పంటలు, పప్పుధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టు, రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా వైరా ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఆ నీరు ఇవాళ లేదా రేపటిలోగా వైరా రిజర్వాయర్‌కు చేరుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలోని మొక్కజొన్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరడంతో రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు చేపట్టినట్లు తెలిపారు. ప్రకృతి, కేంద్ర ప్రభుత్వ సహకారం పూర్తిస్థాయిలో లేకపోయినా రైతుల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. కేంద్రం నుంచి అవసరమైన ఎరువులు సాధించామని, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు టెక్నాలజీ వినియోగిస్తూ యాప్ ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అలాగే వర్షాల సమాచారాన్ని

కూడా సాంకేతికత ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని వెల్లడించారు. సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం పనిచేయడం లేదని విమర్శించే వారికి లెక్కలతో సహా సమాధానం చెబుతామని అన్నారు. రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని, రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటోందన్నారు.

# ఒకటికి ఒకటి కలిపితే పదకొండు.. ఆస్ట్రేలియాతో బంధంపై ప్రధాని మోదీ

మిళితమయ్యారని చెప్పారు. అక్కడి భారతీయుల ఇళ్లల్లో పాలు ఆస్ట్రేలియాకు చెందినవేమో గానీ టీ మాత్రం భారత్‌దేనని చమత్కరించారు.ఒకటికి ఒకటి కలిపితే రెండవుతాయంటూ భారత్‌తో తమ దేశానికి ఉన్న బంధాన్ని ఆస్ట్రేలియా ప్రధాని నిర్వచించారు. అయితే, ప్రధాని మోదీ మాత్రం ఒకటికి ఒకటి కలిపితే 11 అంటూ హిందీ జాతీయంతో చమత్కరించారు.మానవత్వ విలువల ఆధారంగా భారత్ పొరుగు దేశాలకు సాయం అందిస్తుంటుందని ప్రధాని మోదీ చెప్పారు. అందుకే భారత్‌పై ప్రపంచ దేశాలకు నమ్మకం ఎక్కువని అన్నారు.భారత సైనిక సామర్థ్యాలను ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి చాటిచెప్పిందని ప్రధాని మోదీ అన్నారు. భారత రక్షణ రంగ సామర్థ్యాన్ని, విశ్వసనీయతను ప్రపంచం ప్రత్యక్షంగా చూసిందని అన్నారు.టెక్నాలజీ రంగంలో భారత్ ఎంతో పురోగతి సాధించిందని ప్రధాని అన్నారు. టెలికమ్ రంగంలో గ్లోబల్ లీడర్‌గా ఎదిగిందని చెప్పారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద 5జీ నెట్‌వర్క్ ఉన్న దేశంగా అవతరించిందని చెప్పారు. స్వదేశీ 6జీ టెక్నాలజీ కోసం ప్రయత్నాలు ఊపందుకున్నాయని చెప్పారు. భారత్ ఆస్ట్రేలియా మధ్య క్రికెట్ దౌత్యభాషగా నిలుస్తోందని కూడా ప్రధాని వ్యాఖ్యానించారు.

# బిఆర్ఎస్ ఖాతాలోని 1400 కోట్లు పంచాలి

సమావేశంలో ఆమె మాట్లాడారు. మా పార్టీతో భయం లేదంటూనే ఈసీకి వెయ్యికి పైగా ఫిర్యాదులు ఇచ్చారు. టీఆర్‌ఎస్ పేరు నాకు రాకుండా కుట్రలు చేస్తున్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి నీతినియమాలు అంటూ ఏమీ లేవా? తల్లి, చెల్లి అనే సభ్యత మరిచి పార్టీ సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. నా కంఠంలో ప్రాణముండగా మళ్లీ బీఆర్‌ఎస్‌లోకి వెళ్లను. నా పోరాటాలు ప్రజల్లోకి వెళ్లకుండా కాంగ్రెస్, భాజపా చేతులు కలిపాయని ఆరోపించారు. ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు క్విడ్ ప్రోకో కింద కేటీఆర్ అక్రమ పర్మిషన్లు ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో హరీశ్‌రావు అనకొండ. బీఆర్‌ఎస్ పార్టీ ఇంకా ఆయన్నే ముందు పెడుతోంది. ఆ పార్టీ ఈ జన్మలో బాగుపడదు.. అధికారంలోకి రాదు. పెద్దాయనకు మరకలు అంటించిన ఆయనకు 3 నెలలు మంత్రి పదవి కావాలంట. కేటీఆర్ ఇటీవల రూ.188 కోట్లతో ఓ ఇంగ్లిష్ పత్రిక కొన్నారు. ఫీనిక్స్ సంస్థకు రూ.80వేల కోట్ల విలువైన భూముల కట్టబెట్టారు. ఆ సంస్థ రూ.33 లక్షల టన్నుల కలప కొట్టేస్తోందని కవిత ఆరోపించారు.

# హరీష్ రావుపై కెసిఆర్‌కు నమ్మకం లేదు

తనకు మంత్రి పదవి ఇవ్వాలని అంటున్నారని.. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి చెప్పినట్లుగా హరీశ్‌రావు తమ పార్టీలో చేరుతారా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు వ్యాఖ్యలపై సరైన సమయంలో సవివరంగా తాము సమాధానం చెబుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా జిల్లాల వారీగా కార్యాచరణకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రతి పరిస్థితినీ ప్రభుత్వం పర్యవేక్షిస్తోందన్నారు. గ్రామసభల ద్వారా ఎల్‌నినోపై చైతన్యం కల్పిస్తామన్నారు. శాస్త్రవేత్తల సూచనలతో పంటల ఎంపిక చేసుకోవాలని, ప్రతి రైతుకు సాంకేతిక సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రిజర్వాయర్ల నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి తెలిపారు. సాగునీటి వినియోగం శాస్త్రీయంగా నిర్వహిస్తామన్నారు. ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ప్రతి జిల్లాలో నిరంతరం సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. వదంతులను నమ్మొద్దని.. అధికారుల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వర్చువల్‌గా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు.

## 11న ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. ఈ ప్రమాణ స్వీకారానికి మీడియాకు అనుమతి లేదన్నారు. స్వీకారో త్సవం నిరాడంబరంగానే కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులకు ఎవరికి ఆహ్వానం అందజేయలేదని ఈవో వెల్లడించారు. ఒకవైపు దేవస్థానం అధికారులు ఆహ్వాన పత్రికను వీఐపీలకు అందజేస్తూనే మరోవైపు ఎవరికి ఆహ్వానం లేదనడంపై విచిత్రంగా ఉందని స్థానికులు ఆరోపించారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు చివరి లబ్ధిదారుని వరకు చేరేలా సమర్థవంతంగా అమలు చేయాలి..

కార్యక్రమాలపై రాష్ట్ర గవర్నర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారం భించారు. అనంతరం వందే మాతరం, తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు.ఈ సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షే మ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరి సిల్ల రాజయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, హను మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, ఇతర ఉన్నతాధికారులు పాల్గొ న్నారు. సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల చారిత్రక నేపథ్యం, అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, వైద్య-- ఆరోగ్య సేవలు, వ్యవసాయం, మౌలిక వసతులు, ఇతర కీలక అంశాలపై జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు వివరించారు. వరంగల్ పోలీస్ కమిషన రేట్ పరిధిలో చేపడుతున్న భద్రత తది తర చర్యలను పోలీస్ కమిషనర్ శ్వేత వివరించారు.సమీక్ష సందర్భంగా టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం అమలు, టీబీ బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు, స్క్రీనింగ్ క్యాంపులు, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం, పల్స్ పోలియో కార్యక్రమం అమలు తీరుపై గవర్నర్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ, టీబీ నిర్మూలన కు మరింత పటిష్ట చర్యలు చేపట్టాలని, విస్తృత స్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వ్యాధి నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమం వంద శాతం లక్ష్యంతో అమ లయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులతో అన్ని అంశాలపై విస్తృతంగా చర్చించామని పేర్కొన్న గవర్నర్, పరిపాలనలో ఎదురయ్యే చిన్న చిన్న లోపాలను ఎప్పటికప్పుడు సరి దిద్దుకుంటూ ముందుకు సాగాలని సూ చించారు. జిల్లాల అభివృద్ధికి జిల్లా పరి పాలన, పోలీసు శాఖతో పాటు అన్ని శాఖల అధికారులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. సమీక్షలో సమర్పించిన వివరాలను పరిశీలిస్తే ప్రతి రంగంలో మరింత నాణ్యత, సామర్థ్యం పెంచుకునే అవకాశం ఉందని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నా రు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధి దారునికి చేరేలా అధికారులు బాధ్యతా యుతంగా పనిచేయాలని సూచించారు.

విద్య, ఆరోగ్యం, వ్యవసాయం రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్న గవర్నర్, ఈ ప్రాంతం పత్తి సాగుకు ప్రసిద్ధి చెందినందున రైతులను అధిక ఆదా యం వచ్చే పంటల సాగు, విలువ ఆధా రిత వ్యవసాయం వైపు ప్రోత్సహించాల ని సూచించారు. పాలనలో పారదర్శకత అత్యంత కీలకమని, పారదర్శక వ్యవస్థ వల్ల ప్రజలకు, రైతులకు, ప్రభుత్వానికి సమానంగా ప్రయోజనం కలుగుతుందని అన్నారు. భవిష్యత్తులో కొన్ని సవాళ్లు ఉన్నప్ప టికీ, దానిని భయపడాల్సిన అవసరం లేదని, ఏఐని మనిషి సృష్టించాడనే విష యాన్ని గుర్తుంచుకొని, దానిని సమర్థ వంతమైన సాధనంగా ఉపయోగించు కుని పరిపాలన, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచుకోవాలని సూచిం చారు.

# ఉమ్మడి జిల్లాలో హాట్ టాపిక్‌గా కాంగ్రెస్ పంచాయితీ

శ్రీహరిపై ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖకు సంబంధించిన అంశాలపై తనకు సమాచారం ఇవ్వకుండా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏకపక్షంగా సమీక్షా సమావేశం నిర్వహించారని, ఇది ప్రభుత్వ ప్రోటోకాల్‌కు విరుద్ధమని కొండా సురేఖ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై పార్టీ పరంగా క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆమె టీపీసీసీ అధ్యక్షుడిని కోరారు. ఇదే విషయంపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆమె వివరించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా స్పందించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లాలో నెలకొన్న రాజకీయ పరిణామాలు, గ్రూపు రాజకీయాలపై పార్టీ ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటోందని చెప్పారు. కొండా సురేఖ, కడియం శ్రీహరి ఇద్దరితో త్వరలోనే మాట్లాడి వివాదాన్ని సామరస్యంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వం, పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఎవరూ వ్యవహరించకూడదని, అలాంటి చర్యలను పార్టీ ఏమాత్రం సహించబోదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని ఆయన తెలిపారు.

## విద్యా సంస్థల బందుకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 9 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రాష్ట్రంలో ప్రభుత్వం విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన బందుకు భారత ప్రజాతంత్ర యువజన సమైక్య పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు గురువారం రోజు గోదావరిఖనిలోని డివైఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య సంస్థలు తిరిగి ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ విద్య శాఖకు మంత్రిని కేటాయించ పోవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ఇప్పటివరకు విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు అంతే కాకుండా ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను తగ్గించడం సరికాదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించి ఉచిత బస్సు పాసులను ఇవ్వాలని విద్యా సంస్థల ప్రారంభంలో కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు ఫీజులు పాఠ్యపుస్తకాలు యూనిఫాంలో పేరుతో తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు వసూలు చేయటాన్ని కఠినంగా నియంత్రించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు విద్యార్థులకు ఉచితంగా ల్యాప్ టాప్ ఐదు లక్షల భరోసా కార్డు హామీని వెంటనే అమలు చేయాలని వివిధ డిమాండ్లతో రేపు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే బందుకు అన్ని విద్య సంస్థలు సహకరించి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ గోదావరిఖని పట్టణ కార్యదర్శి అట్ల శివకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు

## నర్సరీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆర్జీ-1 ప్రధానాధికారి కార్యాలయం ముట్టడి: మద్దెల శ్రీనివాస్



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సింగరేణిలో పనిచేస్తున్న నర్సరీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆర్జీ-1 ప్రాంత ప్రధానాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ హెచ్చరించారు. గోదావరిఖనిలో రెండో రోజుగా నర్సరీ గేటు వద్ద కొనసాగుతున్న కార్మికుల నిరసనకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం మొండి వైఖరిని వీడి కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పండుగ రోజుల్లో విధులు నిర్వహించిన కార్మికులకు పండుగ భత్యంతో పాటు రెండింతల వేతనం ఇవ్వాలని కోరారు. సంస్థలో ఖాళీగా ఉన్న నివాస గృహాలను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని, భవిష్యనిధి సొమ్మును నేరుగా కార్మికుల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఉన్నతాధికారుల కమిటీ సిఫార్సులను అమలు చేసి, కార్మికులకు వేతన భద్రత, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. నర్సరీ కార్మికుల ఉపాధి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కొత్త కాంట్రాక్టు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. కొత్త కాంట్రాక్టు అమల్లోకి వచ్చే వరకు ప్రస్తుతం ఉన్న కార్మికులందరికీ విధులు కల్పించాలని, శ్రీరాంపూర్ నర్సరీ కార్మికులకు ఇచ్చినట్లే ఆర్జీ-1 నర్సరీ కార్మికులకు కూడా వెయ్యి పని దినాల ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు ఇతర విభాగాల్లో అందుబాటులో ఉన్న పని దినాలను కేటాయించి ఉపాధి కొనసాగించాలని కోరారు. యాజమాన్యం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే సింగరేణి వ్యాప్తంగా ఉన్న నర్సరీ కార్మికులందరినీ ఏకం చేసి ఆర్జీ-1 ప్రధానాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని మద్దెల శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ మేరకు తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రామగుండం డివిజన్ ప్రకటన విడుదల చేసింది. శీశ్రీ

## ఇంటింటికీ వెళ్లాల్సిన బీూలు.. తమ ఇళ్లకే రమ్మంటూ పిలుపు..!




- **అధికారిక విధుల్లో లేని వ్యక్తుల జోక్యంపై విమర్శలు..!**
- **ఇంకా అనేక వార్డుల్లో అందని SIR దరఖాస్తులు..!**

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / జూలై 9 / అక్షరం న్యూస్ -:ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=) ప్రక్రియలో అశ్వారావుపేటలోని పలు ప్రాంతాల్లో నిబంధనలు సక్రమంగా అమలు కావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించి దరఖాస్తులు పూర్తి చేయించాల్సిన బీూలు ప్రజలనే తమ ఇళ్లకు పిలుస్తుండడం, అధికారిక బాధ్యతల్లో లేని వ్యక్తులు ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు, ఇంకా అనేక వార్డుల్లో ూ×= దరఖాస్తులు అందకపోవడం ఓటర్లలో ఆందోళనకు కారణమవుతున్నాయి.

### ఇంటింటికీ వెళ్లాల్సిన BLOఎక్కడ..?

ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం బీూలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు ూ×= దరఖాస్తులు అందించి, ఫారం ఎలా నింపాలి, ఏ పత్రాలు జత చేయాలి, తప్పులు లేకుండా ఎలా పూర్తి చేయాలి అనే విషయాలపై అవగాహన కల్పించాల్సి ఉంది. అయితే పలుచోట్ల బీూలు ఇంటింటికీ వెళ్లకుండా తమ ఇళ్లలోనే ఉండి ఓటర్లకు ఫోన్ చేసి "మా ఇంటికి వచ్చి ూ×= అప్లికేషన్ తీసుకుని వెళ్లండి" అని చెబుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, నిరక్షరాస్యులు, కూలీ పనులకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోతున్నారు.

### BLO భర్తలే ఫోన్ చేసి బెదిరింపులా..?

కొన్ని ప్రాంతాల్లో అధికారిక బాధ్యతల్లో లేని బీూల భర్తలే ఓటర్లకు ఫోన్ చేసి "నీ ఓటు ఉంచాలా… తీసేయాలా..?", "వెంటనే వచ్చి అప్లికేషన్ తీసుకో… లేకపోతే నీ ఓటు తొలగిపోతుంది", "నీకు రెండు ఓట్లు ఉన్నాయి" అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. అలాగే ఇంట్లో ఓటు ఉన్న వారందరి ఆధార్ కార్డుల జిరాక్స్‌లు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకుని వచ్చి, కుటుంబ సభ్యులందరి తరఫున ూ×= దరఖాస్తు పత్రాలలో ఒకరితోనే సంతకాలు పెట్టమని చెబుతున్నట్లు కూడా ఆరోపిస్తున్నారు. అధికారిక విధుల్లో లేని వ్యక్తులు ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవడంపై ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

### ఇంకా అందని SIR దరఖాస్తులు..!

అశ్వారావుపేట మండలంలోని కొన్ని వార్డుల్లో ఇప్పటికీ పలువురు ఓటర్లకు ూ×= దరఖాస్తు పత్రాలు అందలేదని తెలుస్తోంది. గడువు సమీపిస్తున్నా పత్రాలు అందకపోవడంతో తమ ఓటు హక్కుకు ఇబ్బంది కలుగుతుందేమోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ఫిర్యాదు చేసినా స్పందన కరువేనా..?

ఈ అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు చెబుతున్నారు. కార్యాలయాల్లోని కొందరు సహాయక సిబ్బంది మాత్రం "బీూ ఇంటికి వెళ్లి అప్లికేషన్ తీసుకుంటరా!అని అడగడమే కాకుండా , "బీూల భర్తలు సపోర్ట్ స్టాఫ్‌గా ఉన్నారు",అని వాళ్ళకే మద్దత్తు పలుకుతూ "మేము బీూలకు చెబుతాం" అని




సమాధానం ఇస్తున్నట్లు సమాచారం. అయితే "బీూలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు ూ×= దరఖాస్తులు అందించి, వివరాలు సేకరించాలి" అని వారికి స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామని చెప్పడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజలనే బీూల ఇళ్లకు వెళ్లాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని నిలదీస్తున్నారు.

### సపోర్ట్ స్టాఫ్‌పై ప్రజల సూచన..!

అధికారిక విధుల్లో లేని వ్యక్తులు ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవడం కంటే, అవసరమైతే ఆయా వార్డులపై పూర్తి అవగాహన ఉన్న ఎన్నికల శాఖ నియమించిన అధికారిక సపోర్ట్ సిబ్బందిని వినియోగించాలని ప్రజలు సూచిస్తున్నారు. అలాంటి సిబ్బంది ద్వారా ప్రతి ఇంటికి ూ×= దరఖాస్తులు అందించడం, ఫారాలు సక్రమంగా నింపేలా అవగాహన కల్పించడం మరింత సమర్థవంతంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

### సమాధానం చెప్పాల్సింది ఎవరు..?

ప్రజల ఇంటి వద్దకు వెళ్లాల్సిన బీూలు ఎందుకు వెళ్లడం లేదు..? అధికారిక విధుల్లో లేని వ్యక్తులు ఓటర్లను ఎందుకు సంప్రదిస్తున్నారు..? ఓటర్లను బెదిరిస్తున్నారనే ఆరోపణలపై విచారణ ఎందుకు జరగడం లేదు..? ఇంకా అనేక వార్డుల్లో ూ×= దరఖాస్తులు ఎందుకు పంపిణీ కాలేదు..? ప్రజలను బీూల ఇళ్లకు పంపించే బదులు, బీూలను ప్రజల ఇంటి వద్దకు పంపేలా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..? ఈ ప్రశ్నలకు ఎన్నికల అధికారులు సమాధానం చెప్పాలని అశ్వారావుపేట మండల ప్రజలు కోరుతున్నారు. అలాగే ూ×= ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించి ప్రతి అర్హుడైన ఓటరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## తాడిచెర్ల బొగ్గు గని బ్లాక్ -2 సింగరేణికి అప్పగించడం చారిత్రాత్మక నిర్ణయం..!





- **కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన కందుల సంధ్యారాణి..!**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తాడిచెర్ల బొగ్గు గనిని సింగరేణి సంస్థకు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి విచ్చేసిన కేంద్ర బొగ్గు ఓ గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కి ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి తట్ట చెమ్మస్ బహుకరించి ఘన స్వాగతం పలికారు. సింగరేణి కార్మికులు ఉపయోగించే తట్టా చెమ్మస్సును ఆయనకు బహుమతిగా ఇవ్వడంతో ఆనందం వ్యక్తం చేశారు. సందర్భానికి తగిన విధంగా బహుమతి ఇవ్వడం ఆనందంగా ఉందని ఆయన అభినందించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షఅయిన తాడిచెర్ల బొగ్గు గనిని సింగరేణికి కేటాయించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను గౌరవించిందని అన్నారు. ఈ7 నిర్ణయం వల్ల సింగరేణి సంస్థ మరింత బలోపేతం కావడంతో పాటు వేలాది మంది కార్మికులకు ఉపాధి భద్రత, సంస్థ అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.

ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, దేశ ఇంధన భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కేంద్ర బొగ్గు ఓ గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే తాడిచెర్ల బొగ్గు గని సింగరేణికి కేటాయించడం సాధ్యమైందని కొనియాడారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, తెలంగాణ పారిశ్రామికాభివృద్ధి, ఆర్థిక ప్రగతిలో సింగరేణి మరింత కీలక పాత్ర పోషించేలా చర్యలు కొనసాగుతాయని తెలిపారు.



ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముకేశ్ గౌడ్ మాజీ పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి ,దుర్గం అశోక్, , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందుగుల శ్రీనివాస్, పూనమ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు చేయూత.. విద్యార్థులకు ప్రోత్సాహం..

- **ఎస్ఆర్‌కే రెసిడెన్సీ సభ్యుల ఆదర్శ సేవ...**

సూర్యాపేట/నేరేడుచర్ల, జూలై 9: అక్షరం న్యూస్

పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి కొత్తగా చేరిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందిస్తూగురువారం ఎస్ఆర్‌కే రెసిడెన్సీ సభ్యులు సామాజిక బాధ్యతను చాటుకున్నారు. స్థానిక ఎస్ఆర్‌కే రెసిడెన్సీ సభ్యులు రావులపల్లి రోశయ్య, సుంకర క్రాంతి కుమార్, అరిబండి కిరణ్ కుమార్, కందిబండ హరిప్రసాద్ రూ.5,000 వ్యయంతో 100 మధ్యాహ్న భోజన ప్లేట్లను పాఠశాలకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు ఆధ్వర్యంలో ప్లేట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌కే రెసిడెన్సీ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో పెరుగుతున్న విశ్వాసం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు విద్య, క్రీడలు, ఇతర రంగాల్లో మరిన్ని



విజయాలు సాధించేలా తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. జానకి రాములు, శౌరి వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నాగమణి, భానుమతి, జానయ్య, వెంకటరెడ్డి, బికోజి యాదగిరి, రామ్మూర్తి, బాలు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు, నాగేష్, లాల్ సాహెబ్, పద్మ పాల్గొన్నారు.

## అటవీ సంపదను పరిరక్షించేందుకు అక్రమ కలప రవాణా, నిల్వలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుంది : కొత్తగూడ అటవీ శాఖ అధికారి వంశీకృష్ణ...

- లిముస్మి గ్రామంలో అక్రమ టేకు దుంగల స్వాధీనం.. విస్తృతంగా తనిఖీలు చేపట్టిన అటవీ శాఖాధి



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ, జూలై 9 (అక్షరం న్యూస్ ) కొత్తగూడ మండలం లో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు దుంగలపై అటవీ శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహించి భారీ మొత్తంలో టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నారువిశ్వసనీయ సమాచారం మేరకు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ముస్మి గ్రామంలో అటవీ అభివృద్ధి అధికారి (ఖీణా) గూడూరు, అటవీ పరిధి అధికారి (ఖీ=ూ) కొత్తగూడ ఆధ్వర్యంలో సెక్షన్ అధికారులు, బీట్ సిబ్బంది, బేస్ క్యాంప్ సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా గుర్తించిన ఓ ఇంటిని సోదా చేయగా సుమారు లిలి68 టేకు దుంగలులిలి (మంచి, దెబ్బతిన్న దుంగలు కలిపి) లభ్యమయ్యాయి.స్వాధీనం చేసుకున్న టేకు దుంగలను కొత్తగూడ రేంజ్ కార్యాలయానికి తరలించి చట్టపరమైన ప్రక్రియను ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. అలాగే అందిన సమాచారం మేరకు మరికొన్ని అనుమానాస్పద ఇళ్లలో కూడా విస్తృతంగా తనిఖీలు కొనసాగుతున్నాయని, అక్రమంగా నిల్వ ఉంచిన మరిన్ని టేకు దుంగలు గుర్తిస్తే వాటిని కూడా స్వాధీనం చేసుకుని అటవీ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని కొత్తగూడ రేంజ్ అధికారి వంశీకృష్ణ వెల్లడించారు.అటవీ సంపదను పరిరక్షించేందుకు అక్రమ కలప రవాణా, నిల్వలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ప్రజలు కూడా అక్రమ అటవీ కార్యకలాపాలపై సమాచారం అందించి శాఖకు సహకరించాలని కొత్తగూడ రేంజ్ అధికారి వంశీకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## మున్నూరు కాపుల అభ్యున్నతే లక్ష్యంనిరుపేదలకు అండగా నిలుస్తా

- రాష్ట్ర మున్నూరు కాపు
- కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 9/అక్షరం న్యూస్:–

రాష్ట్రంలోని మున్నూరు కాపు సామాజిక వర్గం సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. గురువారం కరీంనగర్‌లోని ఆయన నివాసంలో భీమదేవరపల్లి మండల మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు కలిసి ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపుల సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం పనిచేస్తానన్నారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రత్యేక చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు.సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. త్వరలోనే మండల, జిల్లా స్థాయిలో మున్నూరు కాపు సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి సమస్యలను నేరుగా తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ప్రతి మండలంలో సంఘం బలోపేతానికి అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భీమదేవరపల్లి మండల మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు అరకాల అజయ్ కుమార్, గాజుల సతీష్, మెట్టు సిగేందర్‌రావు, పొన్నాల మురళి, చిట్టెంపల్లి కిషన్, అరకాల విక్రమ్ కుమార్, నిమ్మచెట్టి సృజన్, రాయిని కుమారస్వామి, మద్ది సంపత్, ఎడ్ల కుమారస్వామి తదితరులు పాల్గొని చైర్మన్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మున్నూరు కాపుల సంక్షేమం కోసం ఆయన సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

## తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జులై 09: ప్రమాద వశాత్తు ఓ గీత కార్మికుడు తాటిచెట్టు మీది నుండి పడి తీవ్రగాయాలపాలైన సంఘటన మండలంలోని కోమాల్లలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బండి వేణు దిన చర్యలో భాగంగా సాయంత్రం తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. దీంతో అతనికి తీవ్రగాయాలు కాగా స్థానికులు గుర్తించి 108 వాహనానికి పోన్ ద్వారా స మచారం అందించడంతో సంఘటన స్థలం వద్దకు చేరుకున్న వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించిన అనంతరం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించా రు.

## గోదావరిఖనిలోనే అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలి






- రామగుండాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి
- రామగుండం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక డిమాండ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత ప్రజల పరిపాలనా సౌలభ్యం కొరకు ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని గోదావరిఖని పట్టణ కేంద్రంలోనే అర్బన్ తహసీల్దార్ (ఎంఆర్వో) కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు రామగుండాన్ని పూర్తిస్థాయి రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని రామగుండం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక ప్రతినిధులు మద్దెల దినేష్, డాక్టర్ దుర్గం నగేష్, అయిత శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గురువారం గోదావరిఖని చౌరస్తాలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రజల పరిపాలనా సౌలభ్యం కోసం నూతన జిల్లాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం, గోదావరిఖని ప్రధాన పారిశ్రామిక ప్రాంత ప్రజల అవసరాలను మాత్రం విస్మరించిందని విమర్శించారు. అన్ని అర్హతలు, రవాణా సౌకర్యాలు ఉన్నప్పటికీ స్వార్థ రాజకీయాల కారణంగా గోదావరిఖనికి దక్కాల్సిన జిల్లా కేంద్ర హోదా పెద్దపల్లికి వెళ్లిపోయిందని పేర్కొన్నారు.

అప్పట్లో రామగుండాన్ని రెవెన్యూ డివిజన్‌గా అభివృద్ధి చేస్తామని పాలకులు ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రామగుండం నియోజకవర్గంలోని 60 డివిజన్లలో సుమారు 1.78 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారని, ఆదాయ, కుల, నివాస ధ్రువపత్రాలు, భూ సంబంధిత సేవలు తదితర రెవెన్యూ పనుల కోసం దూరంలోని కార్యాలయానికి వెళ్లాల్సి రావడం వల్ల విద్యార్థులు, ఉద్యోగార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రయాణ భారం, సమయ వృథాతో పాటు రోడ్డు ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

గోదావరిఖని పట్టణ కేంద్రంలో అర్బన్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా లక్షలాది మంది ప్రజలకు పరిపాలనా సేవలు చేరువ అవుతాయని పేర్కొన్నారు. అలాగే రామగుండాన్ని పూర్తిస్థాయి రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించడం ద్వారా పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు ప్రజల చిరకాల డిమాండ్‌ను వెంటనే నెరవేర్చాలని కోరారు. లేనిపక్షంలో స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఇంకా కార్యక్రమంలో ఉపాధ్యాక్షురాలు చంద్రకళ, కార్యదర్శి కొంకటి రవి, కంది సుజాత, సరిత లక్ష్మి, రామాదేవి, మండల శ్రీనివాస్, షీరీష, శుశీల, శారదా, మల్లేష్, శివ, తొ పాటు తదితరులు పాల్గొన్నారు.

## సాయి సేవా సమితిలో లయన్స్ క్లబ్ స్ఫూర్తి

## నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి భారీ స్పందన






జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్పూర్తి ఆధ్వర్యంలో గురువారం, రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో ఎన్టీపీసీ సాయి సేవా సమితిలో ఉచిత కంటి పరీక్షలు, శస్త్రచికిత్సల ఎంపిక శిబిరం విజయవంతంగా నిర్వహించారు.

శిబిరానికి మొత్తం 109 మంది హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. రేకుర్తి కంటి ఆసుపత్రి సాంకేతిక నిపుణుడు ప్రభాకర్ వైద్య పరీక్షలు నిర్వహించగా, శస్త్రచికిత్స అవసరమైన 46 మందిని ప్రత్యేక బస్సులో రేకుర్తి ఆసుపత్రికి తరలించారు. వారికి ఈరోజు వైద్య పరీక్షలు పూర్తి చేసి, రేపు కంటి శస్త్రచికిత్సలు నిర్వహించి, ఎల్లుండి తిరిగి తీసుకువస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ కోదాటి ప్రవీణ్, కార్యదర్శి లయన్ ఎతిరాజు సురేష్, కోశాధికారి లయన్ రెడ్డి రవీందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లియో నుంచి లయన్‌గా ఎదిగిన జిల్లా సమన్వయకర్త నార్ల ప్రసాద్ హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా జోన్ చైర్మన్ లయన్ కొమురవెల్లి సుధాకర్, జిల్లా కంటి పరీక్షల శిబిరాల సమన్వయకర్త లయన్ మామిడిపల్లి శ్రీధర్, జిల్లా విద్యార్థి కార్యక్రమాల సమన్వయకర్త లయన్ గోపాల్ రావు, జీఎస్‌టీఎం సహాయకుడు లయన్ గుంత వినోద్ పాల్గొన్నారు.అలాగే లయన్లు షేగంటి నరేష్, రమణారావు, రంగారావు, అశోక్ రావు, చింతల సతీష్, మహేందర్ రెడ్డి, కొమురవెల్లి రాహుల్, అనిల్ రావుతో పాటు సాయి సేవా సమితి నిర్వాహకులు అశోక్ రెడ్డి, వేణు, నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడం ద్వారా అవసరమైన వారికి చూపును ప్రసాదించే అవకాశం లభించడం సంతోషకరమని, ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.




## లంపి స్కిన్ వ్యాధి టీకాల కార్యక్రమం ప్రారంభం

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 9/అక్షరం న్యూస్:–

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో పశువులను లంపి స్కిన్ (ముద్ద చర్మ) వ్యాధి నుంచి రక్షించేందుకు గురువారం ప్రత్యేక టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి పశుసంపద ఎంతో కీలకం. లంపి స్కిన్ వ్యాధి నివారణకు ప్రభుత్వం చేపట్టిన టీకాల కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.

అలాగే గ్రామంలోని ప్రతి పశువుకు తప్పనిసరిగా టీకా వేయించాలి. వ్యాధి రాకముందే నివారణ చర్యలు చేపట్టడం ద్వారా పశువుల ప్రాణాలను కాపాడడంతో పాటు



రైతులకు ఆర్థిక నష్టం కలగకుండా చూడవచ్చు అని పేర్కొన్నారు.

జూనియర్ మహిళా పశువైద్యురాలు డి. నాగారాణి మాట్లాడుతూ గ్రామంలోని పశువులకు ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమాచారం అందించాలని, పాడి రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అన్ని రకాల పశువులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొడిగె శ్రీనివాస్ గౌడ్, పాడి రైతు రామంచ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) జులై 09 :

వరంగల్ పర్యటనలో భాగంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ), వరంగల్‌కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆయనకు ఆత్మీయ స్వాగతం తెలిపారు. అనంతరం గవర్నర్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమై, వరంగల్ ప్రాంత అభివృద్ధి, విద్యా రంగ పురోగతి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై సంక్షిప్తంగా చర్చించారు.అలాగే కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్వాగతం పలికి అభినందనలు తెలిపారు

## వర్షాకాలం ప్రమాదాలు జరగకుండా అరికట్టేందుకు చర్యలు ఏ ఈ



ఓదెల/ పెద్దపల్లి జులై 09(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలో వర్షాకాలం విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు ట్రాన్స్ కో ఏ ఈ మోహన్ నాయక్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ట్రాన్స్ కో అధికారులు ముందస్తు జాగ్రత్తలను తీసుకుంటున్నామని . ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఎక్కువగా విద్యుత్ ప్రమాదాలు జరుగుతాయనే ఉద్దేశంతో తగిన జాగ్రత్త చర్యలు అన్నారు. ముఖ్యంగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్తింగ్ సరిగా ఉందా లేదా అనే విషయాన్ని గమనించి అందుకు కావలసిన చర్యలు తీసుకుంటున్నామని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కొంత మేర ప్రమాదాలు నివారించవచ్చని పేర్కొన్నారు.కొన్ని సందర్భాలలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్తింగ్ సరిగా లేని కారణంగా మేత కోసం వచ్చి పశువుల మృతి చెందిన ఘటనలు ఉన్నాయి. అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్ సమీపంలో నాటు వేసే కూలీల కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున దీంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఏఈ మోహన్ నాయక్ తెలిపారు. తినే పద్యంలో రైతులు నాటు కూలీలు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. రైతులు సొంతంగా ఏ నిర్ణయం తీసుకోవద్దని కోరారు. కరంటు మోటార్లు, స్టార్టర్లు, సర్వీస్ వైర్ల వద్ద ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో సీనియర్

యాదాద్రి భువనగిరి జిల్లా, జూలై 10న "విద్యాసంస్థల బంద్"ను విజయవంతం చేయండి.

## పి.డి.ఎస్.యూ. పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 09 / : గురువారం రోజు తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ రాష్ట్రంలోని వామపక్ష విద్యార్థి సంఘాలు జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా "విద్యా సంస్థల బంద్" నిర్వహించాలని పి వై ఎల్, పి.డి.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ ప్రభుత్వం భర్తీ చేయడం లేదని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయకుండా నిర్వీర్యం చేసే విధానాలను అమలు చేస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మరించిందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల కొరత, హాస్టళ్లలో సమస్యలు, స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ తదితర పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న జీవో నెం. 7, 8, 9లను రద్దు చేయాలని , ఇంటర్, డిగ్రీ, యూనివర్సిటీ విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, హాస్టళ్లు, గురుకులాలు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన సౌకర్యాలు అందించాలని, విద్యార్థినుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యాసంస్థలో ఐ సి సి కమిటీలను ఏర్పాటు చేయాలని, కార్పొరేట్ విద్యా వ్యవస్థ నియంత్రణకు చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచాలని, ఈ డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా జూలై 10న నిర్వహించనున్న విద్యా సంస్థల బంద్ ను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# 12న ఓదెల మల్లన్న పెద్దపట్నం మహోత్సవం





- 13న తెల్లవారు జామున అగ్నిగుండ మహోత్సవం
- ఏర్పాట్లలో నిమగ్నమైన ఆలయ యంత్రాంగం

ఓదెల/. పెద్దపల్లి. జూలై 09(అక్షరం న్యూస్)

ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్ద పట్నం, అగ్నిగుండా మహోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు. ఈ ఏడాది ఉగాది పర్వదినంతో ప్రారంభమైన ఆలయ ఉత్సవాలు గత మూడు నెలలుగా వివిధ జిల్లాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి అనేకమంది భక్తులు వచ్చి మొక్కలు చెల్లించుకున్నారు నేపథ్యంలో అంగ రంగ వైభవంగా జాతర సాగాయి ఆదివారం పెద్ద పట్టణం బ్రహ్మోత్సవం రంగ రంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఈనెల 12వ తేదీ ఆదివారం రోజున అనేక పూజ కార్యక్రమాలు మొదలై శ్రీ మల్లి కార్జున స్వామి ఆలయంలో ఉదయం నుండి గణపతి పూజ పునవాచనం, మంట స్థాపన, శ్రీ వీరభద్ర ఆరాధనల ప్రత్యేక పూజల కార్యక్రమాన్ని నిర్వహిం చిన అనంతరం రాత్రి 7 గంటలకు శ్రీ భద్ర కాళి అవగాహన, 10 గంటల నుండి అగ్నిగుండ ప్రజ్వలన, పెద్దపట్న మహోత్సవం కోసం ఆలయ



యంత్రాంగం, పురోహితులు, ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి చరిత్రను కథరూపకంగా వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లలో నిమగ్న మయ్యారు. ఒగ్గు పూజార్ల సంతోషాల మధ్య పెద్దపట్ట ణ మహోత్సవాన్ని నిర్వహిస్తారు పెద్దపట్నం బ్రహ్మోత్సవం కార్యక్రమం చూడటానికి అనేక గ్రామాలు జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తిలకించడానికి హాజరవుతారు. జూలై 13వ తేదీ సోమవారం తెల్లవారుజాము న5 గంటలకు ఆలయ సమీపంలో అగ్నిగుండ మహోత్సవం నిర్వహిస్తారు అగ్నిగుండం దా టుట, అనంతరం దక్షయాగ కథా శ్రవ ణం గెలుపు ఉత్సవ అనంతరం స్వామి వారికి మాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, హారతి మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వితరణ జరుపుతారు.

భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు..

పెద్దపట్నం, మహోత్సవం అగ్నిగుండ మహోత్సవాల సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య, ఆలయ ఈఓ

సదయ్య ఆధ్వర్యంలో ఆలయ యంత్రా ంగం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మహోత్సవ కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరుకానున్న నేపథ్యంలో పోలీసు యంత్రాంగం సైతం ప్రత్యేక బందో బస్తు చర్యలు చేపడుతున్నారు. పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు పర్యవేక్షణలో పొత్కపల్లి ఎస్సై సనత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య





జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జులై 09:

మండలంలోని కోమాళ్ళలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గన్ మె న్ పేరబోయిన వెంకన్న తండ్రి మాజీ సర్పంచ్ పేరబోయిన కొంరయ్య (72) ఆనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘనాపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య గ్రామానికి చేరుకొని మృతదేహాన్నికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి కుటుంబసభ్యులను పరమార్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ కొంరయ్య మృతి చెందడం బాధకరమని అన్నారు, కొంరయ్య సర్పంచ్ ఉన్న సమయంలో అన్ని వర్గాల ప క్షాన నిలబడి అన్ని వర్గాల సమస్యల పై అను నిత్యం పోరాడిన గొప్ప వ్యక్తి కొంర య్య అని కొనియాడారు. పరామర్శించిన వారిలో జనగమ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, టీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు దుబ్బాక హరిష్ గౌడ్, నాయకులు ఎడ్ల బాలరాజు, బాల్నే పరశురాములు, పేరబోయిన రవి, పెంట సుమన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం





- ప్రజల భాగస్వామ్యంతో జీపీడీపీ ప్రణాళికలు రూపొందించాలి..
- జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్.

హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/జూలై 9/అక్షరం న్యూస్:–

గ్రామాల సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రతి గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర గ్రామాభివృద్ధి ప్రణాళికలు (జీపీడీపీ) రూపొందించాలని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ పేర్కొన్నారు.

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామపంచాయతీ పరిధిలోని అంచూరి ఫంక్షన్ హాల్‌లో గురువారం సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమగ్ర గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన అమలు నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీఏ మేన శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లక్ష్మీ రమాకాంత్ మాట్లాడుతూ గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను గ్రామస్థులతో చర్చించి ప్రాధాన్యత క్రమంలో గుర్తించాలని సూచించారు. స్థానిక అవసరాలు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రూపొందించే ప్రణాళికలతో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతుందన్నారు. ప్రతి గ్రామం స్వయం సమృద్ధి సాధించే దిశగా జీపీడీపీ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.అనంతరం జిల్లా స్థాయి పంచాయతీ అధికారి రాంబాబు జీపీడీపీ తయారీ విధానం అమలు ప్రక్రియ పర్యవేక్షణ అంశాలపై సర్పంచులు, కార్యదర్శులకు వివరంగా అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి పనులను శాస్త్రీయంగా ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా డీఆర్‌డీఏ మేన శ్రీనివాస్, మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి ప్రణాళికల్లో పచ్చదనం పెంపు నీటి వనరుల సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు రవిబాబు, గంగాభవాని, ధర్మసాగర్, వేలేరు, భీమదేవరపల్లి మండల అభివృద్ధి అధికారులు, ఆత్మకూర్ మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, చంద్రగిరి రవి, రంజిత్ కుమార్, మిషన్ భగీరథ సహాయ ఇంజినీరు, ముల్కనూరు గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్‌తో పాటు వివిధ మండలాలకు చెందిన సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న కొత్తగూడెం 3 టౌన్ పోలీసులు



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూలై 9 / అక్షరం న్యూస్ -:
ప్రజల్లో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం, ముఖ్యంగా యువత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా రక్షించడం లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం పట్టణంలోని మెదరబస్తీ ప్రాంతంలో కొత్తగూడెం 3 టౌన్ పోలీసులు బుధవారం సాయంత్రం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

అనంతరం వారిని వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, చట్టపరమైన ప్రక్రియలు చేపట్టారు. ఈ ఘటనపై క్రైమ్ నెం.ఇఇఇ/2026 కేసు నమోదు చేసినట్లు కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ వెలువరించరు. గంజాయి వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికి, కుటుంబానికి మరియు సమాజానికి తీవ్ర హానికరమని వారికి అవగాహన కల్పించి, భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం వారిని గౌరవ న్యాయస్థానంలో హాజరుపరిచి డీ-అడిక్షన్ సెంటర్‌కు పంపించనున్నారు.

ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పి మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, గంజాయి కొనుగోలు, విక్రయం, రవాణా, నిల్వ, వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రజలు మాదకద్రవ్యాలకు సంబంధించిన అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## 11న యాదాద్రి ట్రస్ట్ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకార వేడుక..



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 09 / : యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి స్వయం ప్రతిపత్తి కల్పించిన నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం నూతన ట్రస్ట్ బోర్డును ప్రకటించింది. ఈ నెల 11వ తేదీన యాదాద్రి ముఖ మండపంలో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయనున్న నూతన పాలకమండలి, అనంతరం ప్రెసిడెన్షియల్ సూట్లోని కాన్ఫరెన్స్ హాల్లో తొలి సమావేశం నిర్వహించనుంది. ఈ మేరకు దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గంలో జరగనుంది.

## తెలంగాణ ఉద్యమ కారుల సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షులుగా కోట సురేష్ నియామకం



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 09 / : గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షులుగా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కోట సురేష్ ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సంఘం రాష్ట అధ్యక్షులు పూస శ్రీనివాస్ తెలిపారు. తుర్కపల్లి మండల మాజీ జేఏసీ చైర్మెన్ ఎరుకల వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన గురువారం రోజు తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోట సురేష్ కు నియామక పత్రాన్ని అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియా శీలకంగా పాల్గొన్న ప్రతి ఉద్యమ కారునికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు 30 వేల రూపాయల పింఛన్ సౌకర్యం మరియు ప్రతి ఉద్యమ కారునికి గుర్తింపు కార్డులు ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు . ప్రతి ఒక్క ఉద్యమ కారునికి న్యాయం జరిగేంత వరకు ఉద్యమిస్తామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఉద్యమ కారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జైపాల్ రెడ్డి , రాష్ట ప్రధాన కార్యదర్శి జంపాల శ్రీనివాస్ , జిల్లా అధ్యక్షురాలు సీస మహేశ్వరి మరియు బండారి శ్రీను , దేవరుప్పల మల్లేష్,ధ్యాన బోయిన బొందయ్య, కరుణాకర్,నవీన్, కొడారి పరమేశ్ ,రాజు, తదితరులు పాల్గొన్నారు.లైన్ ఇన్స పెక్టరు రాజయ్య, లైన్ మెన్ రాజయ్య, అసిస్టెంట్ లైన్ మెన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించాలి...
# సాంకేతిక సేవలను ప్రజలకు చేరవేయాలి






- **పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

బెల్లంపల్లి, జులై 09(అక్షరం న్యూస్)
రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల జోన్‌లోని మాదారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు మంచిర్యాల జోన్ డీసీపీ ఎ.భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవయ్య,ఎస్ఐ సౌజన్య పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళ పోలీసుల గౌరవ వందనాన్ని పోలీస్ కమిషనర్ స్వీకరించారు. తదనంతరం స్టేషన్ పరిసరాలు,వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, పోలీస్ స్టేషన్ ఆవరణలోని క్రీడా ప్రాంగణం, పోలీస్ వాహనాల నిర్వహణను పరిశీలించారు. ప్రతి పోలీస్ వాహనంలో ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రాగన్ లైట్, తాళ్లు, ట్రాఫిక్ కోన్స్, క్రైమ్ ప్రొటెక్షన్ రిబ్బన్, రైట్ గేర్ కిట్ (హెల్మెట్, స్టోన్ గార్డ్, లాఠీ, బాడీ ప్రొటెక్టర్) తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని కమ్యూనికేషన్ వ్యవస్థ పనితీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుంచి సమాచారం అందినప్పుడు కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తత, స్పందన తీరు ఎలా ఉందో కమ్యూనికేషన్ సెట్ ద్వారా మాట్లాడి తెలుసుకున్నారు. స్టేషన్‌కు సంబంధించిన రికార్డులు, రౌడీషీటర్లు, అనుమానితుల వివరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సంబందించిన పూర్తి రికార్డ్స్ ,పెండింగ్ కేసులు ,తదితర వివరాలను ఎస్ఐ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే సిబ్బందితో మాట్లాడి వారి విధులు, ఎదురవుతున్న సమస్యల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...., విస్తారమైన గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు సేవలందిస్తున్న మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు మరింత స్నేహపూర్వకంగా, అందుబాటులో ఉండే పోలీసింగ్ అందించాలని సూచించారు. గిరిజనులతో సున్నితంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను అర్థం చేసుకుని విశ్వాసాన్ని పెంపొందించాలని ఎస్ఐ, సీఐలకు ఆదేశించారు. పోలీస్ శాఖలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక సేవలు, సీసీటీఎన్ఎస్,హాక్ ఐ, టీఎస్ కాప్ వంటి యాప్‌లను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. అలాగే పాస్‌పోర్ట్ ధృవీకరణ, వివిధ ధ్రువపత్రాల జారీ,ఫిర్యాదుల స్వీకరణ వంటి ఆన్‌లైన్ సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. యువతకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మహిళల భద్రత, చిన్నారుల రక్షణకు చేపడుతున్న ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యంతో అమలు చేయాలని సూచించారు. గంజాయి,ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు,యువత, తల్లిదండ్రులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే సీసీ కెమెరాల ఏర్పాటు,వాటి ప్రయోజనాలు, ప్రాముఖ్యత,సైబర్ నేరాల నివారణ, రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలపై నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. స్టేషన్ ఎస్ఐలు తమ పరిధిలో విజిబుల్ పోలీసింగ్,పెట్రోలింగ్, ఆకస్మిక వాహన తనిఖీలు నిరంతరం నిర్వహించి నేరాల నియంత్రణతో పాటు ముందస్తు సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు. భారీ వర్షాలు,ప్రకృతి వైపరీత్యాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక (ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్లాన్) సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. మాదారం పోలీస్ స్టేషన్ నిర్వహణ, సౌకర్యాలు,పనితీరు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ ఎస్ఐ, సీఐతో పాటు స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

### దేశంలోనే తొలి యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్
## అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

- **ఐడీఓసీ సమావేశ మందిరం నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్ అంకిత్.**





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూలై 9 / అక్షరం న్యూస్ -:
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి లిలియంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ని గురువారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్, ఐఏఎస్ వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, యువతలో క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం, ఆరోగ్యకర జీవనశైలిని పెంపొందించడంతో పాటు ప్రపంచ



స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. క్రీడా విద్య, పరిశోధన, సాంకేతికత, ఆవిష్కరణలకు ఈ విశ్వవిద్యాలయం ఒక విశిష్ట వేదికగా నిలవనున్నదని అన్నారు .ఈ విశ్వవిద్యాలయంలో ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ సైన్సెస్, స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్, స్పోర్ట్స్ టెక్నాలజీ, స్పోర్ట్స్ మెడిసిన్, ఫిజికల్ లిటరసీ, రీసెర్చ్, ఇన్నోవేషన్, హై-పెర్ఫార్మెన్స్ స్పోర్ట్స్ వంటి విభాగాల్లో విద్యా, శిక్షణా, పరిశోధనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగ అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యత స్పష్టమవుతోందని, క్రీడలను వృత్తిగా ఎంచుకునే యువతకు నాణ్యమైన విద్య, శిక్షణ, పరిశోధన, ఉపాధి అవకాశాలను కల్పించడంలో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ కీలక పాత్ర పోషించనుందని అధికారులు తెలిపారు .ఐడీఓసీలో నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎం. పరంధామ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి తుకారం రాథోడ్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చంద్రమోహన్, జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకుడు శంభు ప్రసాద్, ఐటీడీఏ స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, టీజీఎంఆర్ఎస్, టీజీఎస్ఈబ్ల్యూఆర్ఎస్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులు, జిల్లాలోని ఫిజికల్ డైరెక్టర్లు ˉ×ూజుూఖ జిల్లా నోడల్ అధికారి, ఎస్‌జీఎఫ్ (గా+ఖీ) కార్యదర్శి వి. నరేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, జిల్లాలోని ఫిజికల్ డైరెక్టర్లు, టైక్వాండో కోచ్ రమేష్, కరాటే కోచ్ శ్రీధర్, అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి మహీధర్, అథ్లెటిక్స్ కోచ్‌లు మల్లిఖార్జున్, నాగేంద్ర, ఆర్చరీ కోచ్ కళ్యాణ్, రైఫిల్ షూటింగ్ కోచ్ అబ్దుల్ నబి, బాక్సింగ్ కోచ్‌లు రమేష్, శ్రీను, హాకీ కోచ్ ఇమామ్ తదితర క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు.



## ఈ ఆకులతో మధుమేహం, ఊబకాయం రెండింటికీ చెక్.. ఎలాగో తెలుసా..!



ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా అనేక అనారోగ్యాలు ప్రబలుతున్నాయి. మధుమేహం, ఊబకాయం లాంటి సమస్యలతో అనేక మంది బాధపడుతున్నారు. ఆ అనారోగ్య సమస్యల నుంచి బయటపడేందుకు చాలామంది అనేక ప్రయత్నాలు చేసి కూడా విఫలమవుతున్నారు. అయితే ఈ మధుమేహం, ఊబకాయం సమస్యలకు చెక్ పెట్టేందుకు జామ ఆకులు అద్భుత ఔషధంగా పనిచేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడంవల్ల ఈ రెండు సమస్యలకే కాకుండా అనేక ఇతర అనారోగ్య సమస్యలకు కూడా పరిష్కారం ఉంటుందని అంటున్నారు. జామాకు ప్రయోజనాలను ఇప్పుడు తెలుసుకుందాం..

### ప్రయోజనాలు..

జామ ఆకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జామ ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి కడుపు పూతల నుంచి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతాయి. దగ్గు, దురద మొదలైన వాటితో బాధపడుతున్నవారు జామ ఆకులను తినాలి. ఎందుకంటే వీటిలో శరీరానికి ఉపశమనాన్ని అందించే యాంటీ అలర్జీ లక్షణాలు ఉంటాయి. అంతేకాదు జామ ఆకులను వివిధ రూపాల్లో తీసుకుంటే ఆరోగ్యం మెరుగుపడుతుంది. జామ ఆకులను క్రమం తప్పకుండా తీసుకుంటూ ఉంటే మగవారికి మేలు చేస్తుంది. సంతానలేమి సమస్యను దూరం చేస్తుంది. జామ ఆకుల సారాన్ని తీసుకుంటే స్పెర్మ్ నాణ్యత, కౌంట్ పెరుగుతుంది. జామ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుంచి ఉపశమనం అందిస్తాయి. జామ ఆకులను రెగ్యులర్‌గా తింటే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. జామపండుతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో జామ ఆకులతో కూడా అంతకుమించి ప్రయోజనాలు పొందవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జామాకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ మైక్రోబయిల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. జామ ఆకులు క్యాలరీ ఫ్రీ. ఇవి బరువు తగ్గడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. జామ ఆకులను పచ్చిగా తిన్నా కూడా రుచిగా ఉంటాయి. కావాలనుకుంటే జ్యూస్‌లా చేసుకుని తాగవచ్చు. జామ ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మం ముడతలు మాయమవుతాయి. మొటిమలు, నల్ల మచ్చలను తొలగించడంతో జామ ఆకులు సహాయపడతాయి. జామ ఆకులు హైపర్ పిగ్మెంటేషన్‌ను తగ్గిస్తాయి. జామ ఆకుల పేస్ట్‌ను అప్లై చేసుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. జుట్టును ఒత్తుగా మార్చడంలో జామ ఆకుల సారం సహాయపడుతుంది. ఈ రసం తీసుకుంటే జుట్టు మూలాల నుంచి దృఢంగా మారుతుంది. జామ ఆకుల పేస్ట్‌ను తలకు రాసుకుంటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. జామ ఆకులలో కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి శరీరానికి సహాయపడే అనేక అంశాలు ఉన్నాయి. జామ ఆకుల టీ తాగితే రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గి, మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అంతే కాదు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరిచి గుండె జబ్బుల సమస్యలను దూరం చేస్తుంది. పిండి పదార్థాలు చక్కెరలుగా మారడాన్ని జామ ఆకుల సారం నియంత్రిస్తుంది. దాంతో మధుమేహం అదుపులో ఉంటుంది. ఊబకాయంతో బాధపడేవారు జామ ఆకుల టీ తీసుకోవాలి. జామ ఆకులతో తయారు చేసిన టీ తాగడంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా మారుతుంది. జామ ఆకుల టీతో జీర్ణ వ్యవస్థలో ఉన్న చెడు బ్యాక్టీరియా తొలగుతుంది. ఇందులోని డైటరీ ఫైబరీ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. జామ ఆకులను తీసుకోవడంతో డెంగ్యూ నుంచి వేగంగా కోలుకోవచ్చు. జామ ఆకులను తీసుకుంటే రక్తంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య వేగంగా పెరుగుతుంది. జ్వరం తీవ్రత సైతం తగ్గుతుంది.

## ఈ సీజన్‌లో చాలా మందికి వచ్చే గొంతు పొడిబారే సమస్య.. ఎందుకు వస్తుంది..



శీతాకాలం ముగిసి ఉష్ణోగ్రతలు పెరగడం ప్రారంభమైనప్పుడు, చాలా మందిలో ఒక సాధారణ సమస్య కనిపిస్తుంది. చాలా మందికి ఉదయం లేవగానే గొంతు ఎండి పోయినట్టు, గరుకుగా లేదా గొంతు బిగుసుకు న్నట్టు అనిపిస్తుంది. వసంత కాలం పూలతో అందంగా ఉన్నప్పటికీ, అదే సమయంలో గాలిలో పుప్పొడి స్థాయిలు పెరుగుతాయి, వాతావరణ మార్పులు వేగంగా జరుగుతాయి. ఈ మార్పులు శ్వాసకోశ మార్గానికి చికాకును కలిగించి గొంతు అసౌకర్యానికి కారణమవుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అలర్జీ సంబంధిత శ్వాస సమస్యలతో బాధపడుతున్నారు. భారతదేశంలో వసంత కాలంలో చెట్లు, గడ్డి నుంచి వచ్చే పాలెన్, ధూళి, కాలుష్యం, తేమ మార్పులన్నీ కూడా గొంతు, శ్వాసనాళాలపై ప్రభావం చూపుతాయి.

### కారణాలు ఇవే..

అలాగే వసంతకాలంలో గొంతు ఎండిపోయినట్టు, పొడిగా అనిపించడానికి అనేక కారణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. వసంత కాలంలో మొక్కలు పెద్ద మొత్తంలో పుప్పొడిని విడుదల చేస్తాయి. ఈ చిన్న కణాలు శ్వాసలోకి వెళ్లినప్పుడు శరీరం హిస్టమిన్స్ ను విడుదల చేస్తుంది. దీంతో ముక్కు, గొంతులో వాపు వస్తుంది. దీని వల్ల గొంతు ఎండిపోవడం, దురద, దగ్గు, గొంతు గరుకుగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. గొంతులో చికాకుకు మరో సాధారణ కారణం పోస్ట్-నాసల్ డ్రిప్. ఈ పరిస్థితిలో మ్యూకస్ గొంతు వెనుక భాగంలో చేరుతుంది. ఇది నిరంతరం గొంతులోకి జారుతుంది. దీంతో నిరంతరం చికాకు, దగ్గు, గొంతు సవరించడం, గొంతు గరగర వంటి లక్షణాలు ప్రేరేపించబడతాయి. అలాగే వసంత కాలంలో ఉష్ణోగ్రతలు మారుతుంటాయి. పొడి గాలులు, ధూళి పెరుగుతాయి. కాలుష్యం ఎక్కువ అవుతుంది. ఇవి గొంతు ఎండిపోవడానికి కారణమవుతాయి. వీటితో పాటు ఇండోర్ వాతావరణాలు కూడా ఈ సమస్యకు దోహదం చేస్తాయి. ూజ గదుల్లో తేమ తగ్గిపోవడం వల్ల గొంతు, ముక్కు ఎండిపోతాయి. ఇంట్లోని పొడి గాలి శ్వాసకోశ మార్గానికి చికాకును కలిగించి అలెర్జీలు ఉన్న వారిలో లక్షణాలు మరింత తీవ్రతరం అవుతాయి.

## సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి






- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.
- సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో వరి సాగు చేయవద్దు.
- తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను విస్తృతంగా ప్రోత్సహించాలి.
- జూలై 15 తర్వాత జలాశయాల నీటి నిల్వల ఆధారంగా రైతులకు పంటలపై మార్గదర్శకాలు.
- మహారాష్ట్ర, కర్ణాటక వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలి.
- సూపర్ ఎల్‌నినోను పంటల వైవిధ్యీకరణకు అవకాశంగా మలుచుకోవాలి.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూలై 9 / అక్షరం న్యూస్ -:

సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సూపర్ ఎల్‌నినో ప్రభావం, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో నీటి నిల్వలు, ఖరీఫ్ పంటల ప్రణాళికపై రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐ డి ఓ సి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జూలై 9 నాటికి రాష్ట్రంలో 15 శాతం వర్షపాతం లోటు నమోదైందన్నారు. 14 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, 19 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. కృష్ణా బేసిన్‌లో గతేడాదితో పోలిస్తే నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని, ఇప్పటివరకు ఎగువ రాష్ట్రాల నుంచి ఎలాంటి ప్రవాహం రాలేదన్నారు. ప్రస్తుతం శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లో తాగునీటికి మాత్రమే సరిపడా నీరు అందుబాటులో ఉందని పేర్కొన్నారు.గోదావరి బేసిన్‌లోని ఎస్సారెస్పీ, నిజాంసాగర్, సింగూరు, కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టులకు ఇప్పటివరకు వరద రాలేదని, వచ్చే వారం రోజులపాటు భారీ వర్షాల అవకాశాలు లేవని భారత వాతావరణ శాఖ అంచనా వేసిందన్నారు. నిపుణుల అంచనాల ప్రకారం ఈ సీజన్‌లో ఆగస్టులో మాత్రమే సాధారణానికి సమీపంలో వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, జూలై, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షపాతం లోటు కొనసాగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వచ్చే వరదలపైనే కృష్ణా, గోదావరి ప్రాజెక్టులు నిండే పరిస్థితి ఆధారపడి ఉందని, ఆ అవకాశాలు కూడా పరిమితంగానే ఉన్నాయని పేర్కొన్నారు. గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున ఈ ఖరీఫ్‌లో సాగునీటి విడుదలకు ప్రణాళికలు లేవని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా సాధ్యమైన మేరకు నీటిని తరలించి చెరువులు, కుంటలు నింపేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.


సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో రైతులు వరి సాగు చేయవద్దని స్పష్టమైన సందేశం ఇవ్వాలని, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. రైతు వేదికలు, గ్రామసభలు, ప్యాక్స్‌ల ద్వారా నీటి లభ్యత, వర్షపాతం అంచనాలు, పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని, ప్రతి రైతు వాస్తవ పరిస్థితులను తెలుసుకుని పంటలు సాగు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, వాతావరణం, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజాప్రతినిధులు, రైతులకు సమాచారం అందించాలని సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా విత్తనాల సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, జూలై 15 తర్వాత జలాశయాల్లో నీటి నిల్వలను సమీక్షించి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వరద పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద వస్తే వెంటనే నీటిని ఎత్తిపోసేలా పంపింగ్ వ్యవస్థలను సిద్ధంగా ఉంచాలని, అప్పటి వరకు అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో పరిస్థితిని ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకునే దిశగా చూడాలని సూచించారు. జిల్లాల వారీగా నీటి లభ్యతను అంచనా వేసి పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించాలని, ఆయిల్‌పామ్, ఉద్యాన పంటలు, పట్టు పరిశ్రమకు అనుకూల పంటలు, తక్కువ నీటితో సాగయ్యే పంటల సాగును ప్రోత్సహించాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ముందుగానే సిద్ధంగా ఉంచి రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.


ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లాలో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న చర్యలను రాష్ట్ర మంత్రులకు వివరించారు. గ్రామసభలు, రైతు వేదికలు, వ్యవసాయ శాఖ ద్వారా ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వర్షాలు ఆలస్యమైన కారణంగా జిల్లాలో వరి, మొక్కజొన్న సాగు ఆశించిన స్థాయిలో జరగలేదని, అదే సమయంలో రైతులు పత్తి, కందులు, పెసర వంటి తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుకు మొగ్గు చూపుతున్నట్లు వివరించారు. వర్షాభావ పరిస్థితులు కొనసాగిన పక్షంలో స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటల సాగు, తేమ సంరక్షణ చర్యలు, సకాలంలో విత్తనాల పంపిణీ, రైతులకు సాంకేతిక సూచనలు అందించడం వంటి అంశాలతో రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత శాఖల అధికారులతో జిల్లాలోని నీటి లభ్యత, జలాశయాల పరిస్థితి, ఖరీఫ్ పంటల సాగు పురోగతి, రైతులకు అందించాల్సిన అవగాహన కార్యక్రమాలు, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికపై సమీక్ష నిర్వహించి, ప్రభుత్వ ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ప్రతి భూమికి భూధార్ యూనిక్ నంబర్ కేటాయింపు



- రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూలై 9 / అక్షరం న్యూస్ -:

రాష్ట్రంలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపుగా భూధార్ యూనిక్ నంబర్ కేటాయించే లక్ష్యంతో చేపడుతున్న భూముల రీ సర్వేను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.గురువారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూముల రీ సర్వే, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, సర్వేయర్ల శిక్షణ, సాంకేతిక ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ, మొదటి దశలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. డి జి పి ఎస్, రోవర్స్, జి ఎస్ ఐ సాంకేతికతను వినియోగించి ప్రతి భూమి సరిహద్దులను ఖచ్చితంగా నిర్ధారించి, ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపుగా భూధార్ యూనిక్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. రీ సర్వే ప్రారంభానికి ముందు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజాప్రతినిధులు, రైతులు, భూ యజమానులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. సర్వేయర్లకు సమగ్ర శిక్షణ ఇచ్చిన అనంతరమే రీ సర్వేను ప్రారంభించాలని



అధికారులనుఆదేశించారు.అలాగే భూ భారతి కింద అందుతున్న దరఖాస్తులు 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన రెవెన్యూ సేవలు అందేలా అన్ని జిల్లాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఐ డి ఓ సి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలో రీ సర్వేను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.భూ భారతి వెబ్‌సైట్‌లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన కలెక్టర్ అంకిత్, వాటి పరిష్కారానికి తగిన సాంకేతిక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వెబ్‌సైట్ సమస్యలు పరిష్కారమైతే దరఖాస్తుల పరిశీలన మరింత వేగవంతమై, ప్రజలకు సేవలు సకాలంలో అందుతాయని వివరించారు.



## ఈ యోగాసనాలను తరచూ వేస్తుంటే చాలు.. ఎలాంటి జీర్ణ సమస్యలు ఉండవు..



జీర్ణ సమస్యలైన ఉబ్బరం, మలబద్ధకం, నెమ్మదిగా పనిచేసే మెటాబాలిజం ఇవన్నీ ఈ రోజుల్లో చాలా సాధారణంగా మారుతున్నాయి. కూర్చుని పని చేసే జీవనశైలిని కలిగి ఉండడం, ఒత్తిడి, అసమయ భోజనం, జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం వంటివి ఈ సమస్యలకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. చాలా మంది తీసుకునే ఆహారం జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడడంలో ముఖ్యమైన పాత్ర పోషించినప్పటికీ, కొన్ని యోగాసనాలు కూడా జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. యోగా రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. పొత్తికడుపు అవయవాలను ఉత్తేజితం చేస్తుంది. గట్-బ్రెయిన్ కనెక్షన్‌ను సమతుల్యం చేస్తుంది. నిరంతరం యోగా చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడడంతో పాటు గ్యాస్ సమస్య తగ్గుతుంది. మొత్తం పొట్ట ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. జీర్ణ ఆరోగ్యానికి ఉపయోగపడే యోగాసనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### పవనముక్తాసనం, భుజంగాసనం..

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే యోగాసనాలల్లో పవనముక్తాసనం ఒకటి. ఈ ఆసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో, గ్యాస్ తగ్గించడంలో ఎంతో ఉపయోగపడుతుంది. ఈ ఆసనం వేయడం కూడా చాలా సులభం. ముందుగా మెత్తపై పడుకోవాలి. ఒక మోకాలు ఛాతీ వైపు తీసుకురావాలి. రెండు చేతులతో పట్టుకుని పొత్తికడుపుకు దగ్గరగా నొక్కాలి. కొన్ని సెకన్లు అలాగే ఉంచి, తర్వాత మరో కాలుతో ఇలాగే చేయాలి. ఈ ఆసనం పొత్తికడుపుపై ఒత్తిడి కలిగించి జీర్ణక్రియను ఉత్తేజితం చేస్తుంది. భుజంగాసనం వేయడం ద్వారా కూడా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఈ ఆసనం పొత్తికడుపును స్ట్రెచ్ చేసి జీర్ణ అవయవాలను ఉత్తేజితం చేస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా పొట్టపై పడుకోవాలి. తరువాత చేతులను భుజాల దగ్గర ఉంచాలి. మెల్లగా ఛాతీని పైకి లేపి, భుజాలను రిలాక్స్‌గా ఉంచాలి. ఇలా చేయడం వల్ల రక్తప్రసరణను మెరుగుపరచి జీర్ణక్రియకు సహాయం చేస్తుంది.

### అర్ధ మత్స్యేంద్రాసనం, పశ్చిమోత్తానాసనం..

అలాగే అర్ధ మత్స్యేంద్రాసనం కూడా ఎంతో మేలు చేస్తుంది. ఈ ఆసనం వెన్నెముకను మెలిపెడుతూ పొత్తికడుపు అవయవాలకు మసాజ్ లాంటిది ఇస్తుంది. ఈ ఆసనంలో ముందుగా కాళ్లు ముందుకు చాపి కూర్చోవాలి. ఒక కాలును వంచి పాదాన్ని ఎదురుగా ఉన్న తొడ బయట ఉంచాలి. వెన్నెముకను నిటారుగా ఉంచి మొండెంను వంగిన మోకాలి వైపుకు తిప్పాలి. ఈ ఆసనం జీర్ణ గ్రంథులను ఉత్తేజితం చేసి శరీరం నుండి విష పదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. అదే విధంగా పశ్చిమోత్తానాసనం కూడా జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుంది. ఈ ఆసనం పొత్తికడుపుపై ఒత్తిడిని కలిగించి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా కాళ్లు చాపి కూర్చోవాలి. తరువాత నడుము భాగం నుండి ముందుకు వంగి పాదాలను తాకడానికి ప్రయత్నించాలి. ఇలా చేయడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది.

### మలాసనం, ధనురాసనం..

ఇక మలాసనం అనేది లోతైన స్క్వాట్ ఆసనం, బౌల్ మూవ్‌మెంట్‌ను సహజంగా మెరుగుపరుస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా కాళ్లు వెడల్పుగా ఉంచి స్క్వాట్‌లో కూర్చోవాలి. తరువాత చేతులను నమస్కారం ముద్రలో ఉంచాలి. తరువాత మోకాళ్లపై మోచేతులను ఉంచి నొక్కాలి. ఇది పెల్విక్ ప్రాంతంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. ఆరోగ్యకరమైన ప్రేగు పనితీరుకు తోడ్పడుతుంది. అదే విధంగా ధనురాసనం కూడా జీర్ణ అవయవాలను శక్తివంతంగా ఉత్తేజితం చేస్తుంది. ఈ ఆసనం వేయడానికి పొట్టపై పడుకోవాలి. మోకాళ్లు వంచి కాళ్లను చేతులతో పట్టుకోవాలి. అదే సమయంలో ఛాతీ, తొడలను పైకి లేపి ఉంచాలి. ఇది జీర్ణ గ్రంథులను ఉత్తేజితం చేసి గట్ యాక్టివిటీ పెంచుతుంది. ఈ విధంగా యోగాసనాలు జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహజమైన, ప్రభావవంతమైన మార్గంగా పని చేస్తాయి. అయినప్పటికి ఈ ఆసనాలు వేస్తూనే సరైన ఆహారం తీసుకోవాలి. రోజూ తగినంత నీరు తాగాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఖాళీ కడుపుతో, సరైన మార్గదర్శకత్వంలో యోగా చేయడం మంచిదని, నిరంతరం యోగాసనాలు వేయడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## కళ్లలో తరచూ ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. అయితే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకండి..

కంటిలోని తెల్లని భాగంలో ఒక్కోసారి అకస్మాత్తుగా ఎర్రనిమచ్చ కనిపిస్తుంది. దీనిని చూడగానే చాలా మంది భయపడతారు. ఇది పెద్ద కంటి సమస్యలాగా కనిపిస్తుంది కానీ అన్ని సందర్భాల్లో ఇది ప్రమాదం కాదు. ఈ పరిస్థితిని సబ్ కంజంక్టైవల్ హేమరేజ్ అని అంటారు. ఇందులో ట్రామాటిక్, స్పాంటేనియస్ లేదా నాన్ ట్రామాటిక్ సబ్ కంజంక్టైవల్ హేమరేజ్ అని రెండు రకాలుగా ప్రధానంగా ఉంటాయి. కంటికి గాయం కావడం వల్ల, కళ్లను బలంగా రుద్దడం వల్ల, కంటి శస్త్ర చికిత్స, కాంటాక్ట్ లెన్స్ వాడకం వల్ల ట్రామాటిక్ సబ్ కంజంక్టైవల్ హేమరేజ్ వస్తుంది. ఇక స్పాంటేనియస్ సబ్ కంజంక్టైవల్ హేమరేజ్ మాత్రం ఎలాంటి గాయం లేకుండానే వస్తుంది. బలంగా దగ్గడం, తుమ్మడం, వాంతులు వంటి వాటితో పాటు హైబీపీ, డయాబెటిస్ లేదా రక్త సంబంధిత సమస్యలు ఉన్న వారిలో ఎక్కువగా వస్తుంది.

### కారణాలు ఇవే..

బయటకు కనిపించే కంటి తెల్లభాగాన్ని స్క్లెరా అంటారు. దీనిపై కంజంక్టైవా అనే పలుచని పొర ఉంటుంది. ఈ పొరలో చాలా చిన్న రక్తనాళాలు ఉంటాయి. ఈ రక్తనాళాల్లో ఒకటి పగిలితే రక్తం కంజంక్టైవా కింద చేరి ఉంటుంది. రక్తం అక్కడే నిలిచి పోవడం వల్ల కంటిలో ఎర్రటి మచ్చలా కనిపిస్తుంది. ఇది చూపును ప్రభావితం చేయదు. ఇన్ఫెక్షన్ లేదా వాపు వంటి సమస్యలు కూడా రావు. బలంగా దగ్గడం, తుమ్మడం, వంగి పని చేయడం, తలకిందులుగా నిలబడడం వంటి వాటితో పాటు అస్పిరిన్, వార్ఫరిన్, హెపారిన్ వంటి మందులు కూడా దీనికి కారణం అవుతాయి.

# మీసేవ కేంద్రాల్లో సదరం, ఎన్ఎఫ్‌బీఎస్, యూరియా బుకింగ్ సేవలను సమర్థవంతంగా అమలు చేయాలి






- అదనపు కలెక్టర్ వేణుగోపాల్.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూలై 9 / అక్షరం న్యూస్ -:

మీసేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలకు సులభంగా, వేగవంతంగా, పారదర్శకంగా అందించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలోని మీసేవ వీఎల్ఈలకు సదరం (యూడీఐడీ), నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ (ఎన్ఎఫ్‌బీఎస్), మీసేవ ద్వారా యూరియా బుకింగ్ సేవల అమలుపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సదరం, ఎన్ఎఫ్‌బీఎస్ సేవలకు సంబంధించిన దరఖాస్తులను నిబంధనల మేరకు నమోదు చేసి అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో సేవలు అందేలా చూడాలని సూచించారు. దరఖాస్తుల నమోదు సమయంలో అవసరమైన ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన యూరియా బుకింగ్ సేవపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రతి అర్హులైన రైతుకు ఈ సేవను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన సేవా రుసుములు మాత్రమే వసూలు చేయాలని, అదనపు రుసుములు వసూలు చేయకుండా ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని వీఎల్ఈలకు సూచించారు. ఈ సందర్భంగా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వర రావు సదరం, ఎన్ఎఫ్‌బీఎస్, యూరియా బుకింగ్ సేవల అమలు విధానంపై సవివరంగా శిక్షణ ఇచ్చారు. యూరియా బుకింగ్ యాప్ అందుబాటులో లేని రైతులు కూడా మీసేవ కేంద్రాల ద్వారా బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. రైతులు పీపీబీ నంబర్ లేదా ఆధార్ నెంబర్ ఆధారంగా మీసేవ కేంద్రంలో యూరియా బుకింగ్ నమోదు చేసుకోవచ్చని వివరించారు. రైతు యాక్టివ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ధ్రువీకరణ అనంతరం వెంటనే బుకింగ్ ఐడీ రూపొందుతుందని, ఆ బుకింగ్ ఐడీ 48 గంటలపాటు చెల్లుబాటులో ఉంటుందని తెలిపారు. మీసేవ ద్వారా యూరియా బుకింగ్‌కు ప్రభుత్వం రూ.10 సేవా రుసుము మాత్రమే నిర్ణయించినట్లు పేర్కొన్నారు. యాప్ లేదా మీసేవ కేంద్రాల ద్వారా నమోదు చేసిన బుకింగ్‌లనే అధికారికంగా పరిగణిస్తారని తెలిపారు. బుకింగ్‌కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత మండల వ్యవసాయ అధికారి లేదా సమీప మీసేవ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం నర్మదా , ఏపీఎం నాగేశ్వరరావు , టీజీటీఎస్ జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి, టీఎస్ఆన్‌లైన్ జిల్లా మేనేజర్ రాకేష్, జిల్లాలోని మీసేవ కేంద్రాల వీఎల్ఈలు పాల్గొన్నారు.

# వేసవిలో కోకుమ్ జ్యూస్ లేదా ఉసిరి కాయ జ్యూస్.. రెండింటిలో దేన్ని తీసుకుంటే ఎక్కువ ఫలితం ఉంటుంది..?



వేసవి వేడి ఎక్కువగా పెరుగుతున్న సమయంలో ప్రజలు శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ముఖ్యంగా శరీరాన్ని చల్లబరిచే పానీయాలను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. వేసవిలో బయట మార్కెట్ లో లభించే శీతల పానీయాలకు బదులుగా సంప్రదాయ జ్యూస్ లను తీసుకోవడం మంచిది. వేసవిలో తీసుకోదగిన సహజ పానీయాల్లో కోకుమ్ జ్యూస్, ఉసిరి జ్యూస్ లు ముందు వరుసలో ఉంటాయని చెప్పవచ్చు. ప్రజలు కూడా వేసవిలో కోకుమ్ జ్యూస్, ఆమ్లా జ్యూస్ వంటి పానీయాలను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఈ సంప్రదాయ సూపర్‌ఫుడ్స్‌తో తయారయ్యే ఈ జ్యూసులు శరీరానికి లోపల నుంచి చల్లదనం కలిగించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. కోకుమ్ పండ్లు, మొత్తం ఉసిరి కాయలు పోషకాలను అధికంగా కలిగి ఉంటాయి.

### తాజా జ్యూస్‌లను తీసుకోవడం శ్రేయస్కరం..

అయితే ప్రస్తుతం మార్కెట్లో సిరప్స్, పౌడర్ రూపంలో లభిస్తున్న జ్యూసులతో పోలిస్తే తాజా కోల్డ్-ప్రెస్డ్ జ్యూస్ లను తీసుకోవడం ఎక్కువ ప్రయోజనకరమని వైద్యులు చెబుతున్నారు. రెడీమేడ్ జ్యూసుల్లో కృత్రిమ రంగులు, రుచులు, రసాయనాలు ఉండే అవకాశం ఉంది. ఇవి ఆరోగ్య ప్రయోజనాలను తగ్గించవచ్చని కనుక తాజా జ్యూస్ లనే తీసుకునే ప్రయత్నం చేయాలని చెబుతున్నారు. అసలు వేసవిలో జ్యూస్ లను ఎందుకు తీసుకోవాలి.. కోకుమ్, ఉసిరి జ్యూస్ లలో ఏది శరీరానికి మేలు చేస్తుంది.. వంటి విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. వేసవిలో జీర్ణవ్యవస్థ నెమ్మదిస్తుంది. అందుకే ఆహారాన్ని తక్కువగా తీసుకుంటారు. ఈ సమయంలో కోకుమ్ లేదా ఆమ్లా జ్యూస్ వంటి పానీయాలను తీసుకోవడం వల్ల శరీరానికి నీరు అందుతుంది. అవసరమైన పోషకాలు లభిస్తాయి. శరీరం లోపల నుంచి చల్లగా ఉంటుంది.

### కోకుమ్ జ్యూస్‌తో కలిగే లాభాలు..

ఇక కోకుమ్ జ్యూస్ ను కోకుమ్ పండుతో తయారు చేస్తారు. దీనిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే దీనిలో ఆంథోసైనిన్లు వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇందులో గార్సినాల్ కూడా ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను, శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. అలాగే దీనిలో హైడ్రాక్సీసిట్రిక్ యాసిడ్ వంటి ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగుపరచడంలో దోహదపడతాయి. అలాగే కొద్ది మొత్తంలో కాల్షియం, పొటాషియం, మెగ్నిషియం వంటి ఖనిజాలు కూడా ఇందులో ఉంటాయి. కోకుమ్ జ్యూస్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. వేసవిలో వచ్చే అలసటను తగ్గిస్తుంది.

### ఉసిరికాయ జ్యూస్ అయితే..

ఉసిరి జ్యూస్ కూడా పోషకాలను కలిగి ఉంటుంది. మార్కెట్లో లభించే ప్యాక్డ్ జ్యూసుల్లో ఆమ్లా శాతం తక్కువగా ఉండే అవకాశం ఉంది. కాబట్టి లేబుల్ చూసి తీసుకోవడం మంచిది. తాజా ఆమ్లా జ్యూస్‌లో విటమిన్ సి 600-700 ఎమ్జ వరకు ఉంటుంది. అలాగే పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్స్ బలమైన యాంటీ ఆక్సిడెంట్ చర్యను అందిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. ఇందులో కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఈ జ్యూస్ లో ఉండే అమినో యాసిడ్లు శరీర జీవక్రియకు మద్దతును ఇస్తాయి. ఉసిరి జ్యూస్ లో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు మద్దతును ఇస్తుంది. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి కనుక రోజూ తీసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. ఉసిరి జ్యూస్ రోగనిరోధక శక్తిని పెంచి, శరీరానికి శక్తినిస్తుంది.

### దేన్ని తీసుకోవాలి..

కోకుమ్ జ్యూస్, ఉసిరి జ్యూస్ రెండూ కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కోకుమ్ జ్యూస్ శరీరాన్ని బాగా చల్లబరుస్తుంది. వేసవిలో వచ్చే జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. జీరా, ఉప్పు కలిపి ఈ జ్యూస్ ను తీసుకోవడం ఇంకా ప్రయోజనకరంగా ఉంటుంది. అదే విధంగా ఆమ్లా జ్యూస్ శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడుతుంది. మెటబాలిజాన్ని మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. కోకుమ్ జ్యూస్ శరీరాన్ని చల్లగా ఉంచడంలో కొంచెం ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఆమ్లా జ్యూస్ మొత్తం ఆరోగ్యానికి ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది. ఈ రెండు జ్యూసులు కూడా ఆరోగ్యానికి మంచివే. ఏ జ్యూస్ తీసుకోవాలన్నది సొంత నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు.


## డయాబెటిస్‌తో మతిమరుపు...

డయాబెటిస్ అనేది పెనుభూతంగా మారిన సంగతి తెలిసిందే. భారతదేశంలోనూ షుగర్ వ్యాధిగ్రస్థుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. కడుపు నిండా ఏది తిందామన్నా రక్తంలో షుగర్ లెవల్స్ ఎక్కడ పెరిగిపోతాయోననే భయం వారిని వెంటాడుతూనే ఉంది. అందుకే భోజనం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకుంటుంటారు. లెక్కలేసుకుని మరీ ఎంత తినాలో అంతే తింటుంటారు. అలాగే షుగర్‌తో వచ్చే ఇతర ఆరోగ్య ప్రమాదాల గురించీ ఎంతో అప్రమత్తంగా ఉంటుంటారు. అలాంటి డయాబెటిస్ రోగులకు మరో షాకింగ్ న్యూస్. వారికి మతిమరుపు వచ్చే ప్రమాదం పొంచి ఉందని తాజా అధ్యయనం చెబుతోంది. బోస్టన్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ డాక్టర్ జెన్నిఫర్ వీవ్ నేతృత్వంలో చేసిన తాజా అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి.



డయాబెటిస్ రోగులకు డిమెన్షియా(మతిమరుపు) వచ్చే ప్రమాదం ఉందని ఆ అధ్యయనంలో తేలింది. సాధారణ వ్యక్తుల కంటే వీరికి ఈ వ్యాధి వచ్చే ప్రమాదం మూడు రెట్లు అధికంగా పొంచి ఉందని జెన్నిఫర్ తెలిపారు. సుమారు 2.83లక్షల మందిపై సుదీర్ఘ అధ్యయనం చేసి ఈ విషయాన్ని కనుగొన్నట్లు చెప్పారు. దీనికి సంబంధించిన వివరాలను అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీకి చెందిన న్యూరాలజీ పత్రికలో ప్రచురితమయ్యాయి. టైప్-1 డయాబెటిస్ ఉన్నవారికి భవిష్యత్తులో మతిమరుపు వ్యాధి వచ్చే అవకాశం 3 రెట్లు అధికంగా ఉందని.. టైప్-2 డయాబెటిస్ వచ్చే వారికి ఈ ముప్పు 2 రెట్లు అధికంగా ఉందని అధ్యయనం చెబుతోంది. సాధారణ వ్యక్తులకు అంటే డయాబెటిస్ లేని వారిలో కేవలం 0.6 శాతం మందికి మాత్రమే డిమెన్షియా రాగా.. టైప్-1 బాధితుల్లో 2.6శాతం మందికి వచ్చినట్లు గణాంకాలు చెబుతున్నాయి. టైప్-1 డయాబెటిస్ మొత్తం డయాబెటిస్ కేసుల్లో 5 శాతమే అయినా.. మెదడుపై చాలా ప్రభావం చూపిస్తుందని జెన్నిఫర్ చెబుతున్నారు. ఇలాంటి వారిలో 65 శాతం డిమెన్షియా కేసులను నేరుగా షుగర్ వ్యాధికే ఆపాదించవచ్చని ఆమె వివరించారు. ఈ అధ్యయనం డయాబెటిస్, డిమెన్షియా మధ్య సంబంధాన్ని మాత్రమే చూపించిందని.. దీన్ని ఇంకా శాస్త్రీయంగా నిరూపించలేదని చెప్పుకొచ్చారు. ఈ ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు షుగర్ వ్యాధి రాకుండా చూసుకోవడమే మార్గమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. హెల్తీ డైట్‌తో షుగర్ వ్యాధి బారిన పడకుండా చూసుకోవాలని సూచిస్తున్నారు.

# ప్రజా వ్యాయామం పర్యావరణానికి హితం చేసేదిగా ఉండాలి.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..



నడక, సైక్లింగ్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ప్రోత్సహించే శారీరక వ్యాయామ కార్యక్రమాలు వాతావరణ మార్పులను తగ్గించడంలోనే కాదు, ప్రజల ఆరోగ్యాన్ని, సమానత్వాన్ని కూడా మెరుగుపరచగలవని తాజా అధ్యయనం తెలియజేస్తోంది. న్యూజిలాండ్‌లోని Auckland University of Technology పరిశోధకులు Physical Activity and Climate Change Model అనే ఒక కొత్త కాన్సెప్చువల్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించారు. ఇది శారీరక వ్యాయామం, వాతావరణ మార్పు సమస్యలను కలిపి పరిష్కరించడానికి ఒక మార్గదర్శకంగా పనిచేస్తుందని పరిశోధకులు వెల్లడించారు. ఈ మోడల్ వివరాలను Nature Health అనే జర్నల్‌లో ప్రచురించారు. శారీరక వ్యాయామం, వాతావరణ మార్పు అంశాలను వేర్వేరుగా కాకుండా కలిసి పరిష్కరిస్తే, ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి మరింత లాభం కలుగుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం ప్రజలను శారీరకంగా చురుకుగా ఉండేలా చేసే ప్రయత్నాలు సరిపోవడం లేదు. ప్రజారోగ్యం, సమాజ లక్ష్యాలు సాధించాలంటే సమన్వయంతో కూడిన చర్యలు అవసరమని మొదటి పరిశోధన పత్రం ద్వారా పరిశోధకులు తెలిపారు.

### వాహనాల పై ఆధారపడడం తగ్గాలి..

ఈ మోడల్ ప్రకారం హీట్‌వేవ్స్, వరదలు వంటి తీవ్ర వాతావరణ పరిస్థితులు బయటకు వెళ్లి వ్యాయామం చేయడానికి అడ్డంకిగా మారుతున్నాయి. దీంతో ప్రజలు నడక, సైక్లింగ్ వంటి కార్యకలాపాలు చేయడం తగ్గుతోంది. పరిశోధకుల ప్రకారం నడక, సైక్లింగ్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వినియోగం వంటివి పెరిగితే వాహనాలపై ఆధారపడటం తగ్గుతుంది. దీంతో కార్బన్ ఉద్గారాలు తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుంది. మరొక పరిశోధన పత్రం చీఫ్‌బతీవ వీవసఅఎఅవ జర్నల్‌లో ప్రచురించబడింది. ఇందులో 68 దేశాల డేటాను విశ్లేషించారు. అందులో కనిపించిన విషయం ఏమిటంటే, ధనిక దేశాల్లో ఉన్న సంపన్న పురుషులకు రెక్రియేషనల్ వ్యాయామం చేసే అవకాశాలు ఎక్కువ. పేద దేశాల్లో ఉన్న పేద మహిళలకు ఈ అవకాశాలు చాలా తక్కువ. ఇరువర్గాల మధ్య వ్యత్యాసం సుమారు 40 శాతం వరకు ఉంది. అయితే శారీరక శ్రమతో కూడిన పని మాత్రం పేద వర్గాల్లో ఎక్కువగా కనిపించింది.

### అమలు చాలా తక్కువే..

అలాగే మూడవ పరిశోధన పత్రం కూడా Nature Health లో ప్రచురించబడింది. ఇందులో 200 దేశాల్లో 2004 నుండి 2025 వరకు రూపొందించిన 661 జాతీయ విధానాలను పరిశీలించారు. అందులో ప్రధానంగా తేలింది ఏమిటంటే, చాలా దేశాలు శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించే విధానాలను రూపొందించాయి. కానీ వాటి అమలు చాలా తక్కువగా ఉంది. 661 విధానాల్లో కేవలం 38.7% (256 విధానాలు) మాత్రమే ఆరోగ్యం, విద్య వంటి మూడు లేదా అంతకంటే ఎక్కువ ప్రభుత్వ శాఖలను కలిపి అమలు చేయడానికి చర్యలు తీసుకున్నాయి. అంతేకాకుండా పరిశోధకులు 46 మంది కీలక వ్యక్తులతో (ప్రభుత్వ అధికారులు, అకడమిక్‌లు, పాలసీ నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు) ఇంటర్వ్యూలు నిర్వహించారు. వారి ప్రకారం, శారీరక వ్యాయామానికి రాజకీయ ప్రాధాన్యం తక్కువగా ఉండటం అమలు జరగకపోవడానికి ప్రధాన కారణం. అయితే ఇది నెమ్మదిగా పెరుగుతోందని కూడా వారు చెప్పారు.

నడక, సైక్లింగ్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ప్రోత్సహించే విధానాలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా వాతావరణ మార్పును తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే ఈ రెండు అంశాలను కలిపి చూడడం భవిష్యత్తులో అత్యంత ముఖ్యమని పరిశోధకులు సూచిస్తున్నారు.

# వేసవిలో దీన్ని తినడం వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు.. అత్యంత సహజమైంది, సురక్షితమైంది..



వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దీంతో ప్రజలు సహజమైన చల్లదనాన్ని ఇచ్చే పదార్థాలను వెతుకుతున్నారు. సహజంగా చల్లదనాన్ని ఇచ్చే వాటిలో గోండ్ కతిరా ఒకటి. ఇది సాధారణంగా చాలా మంది వంటింటి మసాలా డబ్బాలో ఉంటుందని చెప్పవచ్చు. దీనిని ట్రాగాకాంత్ గమ్ అని కూడా పిలుస్తారు. ఇది ఆస్ట్రాగలస్ అనే మొక్క నుండి వస్తుంది. ఫాలూదా వంటి పానీయాల్లో దీనిని ఎక్కువగా ఉపయోగిస్తారు. పొట్ట ఆరోగ్యానికి ఇది ఎంతో మేలు చేస్తుంది. జీర్ణాశయ ఆరోగ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సర్వేల ప్రకారం 80% మందికి ఆమ్లత్వం లేదా గుండెల్లో మంట వంటి సమస్య ఉంటున్నాయి. అందులో 40% మందికి రోజూ ఈ సమస్య కనిపిస్తోంది. ఈ పరిస్థితిని ICMR (Indian Council of Medical Research), CBHI (Central Bureau of Health Intelligence) వంటి సంస్థలు గమనిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గోండ్ కతిరా జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. గోండ్ కతిరా పొట్ట ఆరోగ్యానికి ఏవిధంగా మేలు చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### మంచి బ్యాక్టీరియా వృద్ధికి..

సింథటిక్ కూలింగ్ డ్రింక్స్ కేవలం తాత్కాలిక చల్లదనం మాత్రమే ఇస్తాయి. కానీ గోండ్ కతిరా సహజ ప్రీబయోటిక్. ఇది జీర్ణాశయంలో ఉండే మంచి బ్యాక్టీరియా అయిన బైఫిడో బ్యాక్టీరియా, లాక్టోబాసిల్లస్ పెరగడానికి సహాయ పడుతుంది. మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందడానికి సరైన ఉపరితలాన్ని అందించడం ద్వారా, ఇది లోపలి నుండి పేగు అవరోధాన్ని బలపరుస్తుంది. అలాగే వేసవిలో డీహైడ్రేషన్ వల్ల మలబద్ధకం పెరుగుతుంది. గోండ్ కతిరాలో ఉన్న కరిగే ఫైబర్ మలాన్ని మృదువుగా చేసి సులభంగా బయటకు వెళ్లేలా చేస్తుంది. ఇది OTC లాక్సేటివ్‌లా కడుపు నొప్పిని ఇవ్వదు. యాసిడ్ రిఫ్లక్స్ లేదా గ్యాస్ట్రోఓసోఫాగియల్ రిఫ్లెక్స్ డిసీజ్ (GERD) ఉన్నవారికి ఇది ఉపయోగపడుతుంది. నీటిలో నానబెట్టినప్పుడు జెల్‌లా మారి జీర్ణాశయ గోడపై రక్షణ పొరలా పనిచేస్తుంది. దీంతో కడుపులో మంట తగ్గుతుంది.

### బరువు తగ్గేందుకు..

గోండ్ కతిరాలో ఉన్న అధిక ఫైబర్ వల్ల కడుపు త్వరగా నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువగా తినడం తగ్గుతుంది. ఎక్కువ సమయం ఆకలి అవ్వకుండా ఉంటుంది. బరువు నియంత్రణలో కూడా ఇది సహాయపడుతుంది. గోండ్ కతిరా హైడ్రోకలాయిడ్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలో నీరు నిల్వ ఉండేలా సహాయపడుతుంది. వేసవిలో దీనిని తీసుకోవడం ద్వారా డీహైడ్రేషన్, అలసట తగ్గుతాయి. పరిశోధనల ప్రకారం గోండ్ కతిరా బ్లడ్ ప్యూరిఫైయర్‌గా కూడా పనిచేస్తుంది. ఇది పొట్టలో ఉన్న కొన్ని టాక్సిన్స్‌ను బైండ్ చేసి బయటకు పంపుతుంది. దీంతో కాలేయంపై ఒత్తిడి తగ్గుతుంది. గోండ్ కతిరాలో క్యాల్షియం, మెగ్నీషియం వంటి మినరల్స్ కూడా ఉంటాయి. ఇవి ఎముకలు, కండరాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ విధంగా గోండ్ కటిరా పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

### సహజమైంది, సురక్షితమైంది..


వేసవిలో గోండ్ కతిరాను తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. వేసవిలో చాలా మంది కూల్‌డ్రింక్స్‌ను తాగడానికి ఇష్టపడతారు. కానీ సింథటిక్ కూలింగ్ డ్రింక్స్‌లో ఫాస్ఫరిక్ ఆమ్లం, ఆర్టిఫిషియల్ స్వీట్‌నర్స్, కార్బన్ డయాక్సైడ్ ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణాశయానికి హానికరం. గోండ్ కతిరా మాత్రం సహజమైనది, శరీరానికి సురక్షితమైనది. కనుక వేసవిలో చల్లదనానికి సహజంగా లభించే గోండ్ కతిరా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే దీనిని తీసుకునే విషయంలో జాగ్రత్తలు పాటించాలని కూడా వారు చెబుతున్నారు. ఎండిన గోండ్ కతిరాను తీసుకోకూడదు. నీటిలో నానబెట్టిన తర్వాతే తినాలి. ఎండినదాన్ని మింగితే గొంతులో ఉబ్బి గొంతుకు అడ్డం పడడం వంటి సమస్యలు కలగవచ్చు.

### నీళ్లను బాగా తాగాలి..

అలాగే దీనిని తీసుకునే వారు తగినంత నీరు తాగాలి. ఇది అధిక ఫైబర్ కలిగి ఉండటం వల్ల రోజుకు కనీసం 2-3 లీటర్ల నీరు తాగాలి. అలాగే కొందరిలో దీనిని తీసుకున్న తరువాత గ్యాస్ లేదా కడుపు ఉబ్బరం వంటి సమస్యలు రావచ్చు. గోండ్ కతిరా మందుల శోషణను నెమ్మదించవచ్చు. కాబట్టి మందులు తీసుకున్న కనీసం 2 గంటల తరువాత దీనిని తీసుకోవడం మంచిది. గోండ్ కతిరా సహజమైనది. లెమన్ షికంజీ లేదా పాలు వంటి పానీయాల్లో కలుపుకుని తాగడం వల్ల వేసవిలో చల్లదనం మాత్రమే కాదు, జీర్ణాశయ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

## కాఫీ తాగితే లివర్ క్యాన్సర్ దూరమవుతుందా?

క్రమం తప్పకుండా కాఫీ తాగడం వల్ల శరీరానికి కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉండొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కాఫీ తాగడం వల్ల కాలేయం (లివర్) ఆరోగ్యం మెరుగుపడే అవకాశం ఉందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. చాలా మందికి ఉదయం లేవగానే కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కాఫీ తాగడం వల్ల ఉత్సాహం కలగడంతో పాటూ ఏకాగ్రత కూడా పెరుగుతుంది. అంతేకాకుండా, శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో ఒకటైన లివర్‌ను రక్షించడంలో కూడా కాఫీ కొంతవరకు సహాయపడవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.




పరిశోధనలు ఏం చెబుతున్నాయి?

నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ చేసిన ఒక అధ్యయనం ప్రకారం, రోజుకు రెండు కప్పుల వరకు కాఫీ తాగే వారిలో సాధారణంగా కనిపించే కాలేయ క్యాన్సర్ హెపాటోసెల్యులర్ కార్సినోమా వచ్చే ప్రమాదం దాదాపు 35 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని తేలింది. ఈ పరిశోధనలో మద్యం సేవించడం, హెపటైటిస్ ఇన్ఫెక్షన్, అలాగే బాడీ మాస్ ఇండెక్స్ వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఈ ఫలితాలు వచ్చినట్లు నిపుణులు తెలిపారు.

కాఫీ ఎలా సహాయపడుతుంది?

కాఫీ కేవలం కెఫిన్ ఉన్న పానీయం మాత్రమే కాదు. ఇందులో పాలీఫెనాల్స్, డైటర్పెన్స్, యాంటీఆక్సిడెంట్లు వంటి శరీరానికి ఉపయోగకరమైన వందలాది సమ్మేళనాలు ఉంటాయి. నిపుణుల ప్రకారం ఇవి శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడతాయి. ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. కాలేయ ఎంజైమ్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. దీని వల్ల కాలేయ సంబంధిత వ్యాధులు, కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కొంతవరకు తగ్గవచ్చని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

రోజుకు ఎంత కాఫీ తాగాలి?

నిపుణుల సూచన ప్రకారం రోజుకు 2 నుంచి 4 కప్పుల వరకు మితంగా కాఫీ తాగడం ఆరోగ్యానికి మంచిదిగా భావిస్తున్నారు. ఫిల్టర్ కాఫీ అయినా, ఇన్‌స్టంట్ కాఫీ అయినా ప్రభావం దాదాపు ఒకేలా ఉండొచ్చు. అయితే అధికంగా కాఫీ తాగితే జీర్ణ సమస్యలు, నిద్రలేమి, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

## వేసవిలో కర్బూజతో ఎన్నో లాభాలు.. తప్పక తెలుసుకోవాల్సిన విషయాలు



వేసవిలో భానుడు భగభగమంటున్నాడు. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతుండటంతో శరీరం డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి సమయంలో ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన వరం 'కర్బూజ'(Muskmelon). ఇందులో 95% వరకు నీరు, విటమిన్ సి, పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణక్రియను మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం, గుండె ఆరోగ్యాన్ని రక్షించడం, బరువు తగ్గడంలో ఇది సహాయపడుతుంది.

### 1.డీహైడ్రేషన్ నుంచి రక్షణ:

ఎండల వల్ల శరీరం త్వరగా నీటిని కోల్పోతుంది. కర్బూజ తినడం, జ్యూస్ చేసుకొని తాగడం వల్ల శరీరానికి అవసరమైన నీరు అంది, రోజంతా ఉత్తేజంగా ఉండటానికి సహాయపడుతుంది.

### 2. రక్తపోటు నియంత్రణ:

కర్బూజలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచడమే కాకుండా, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

### 3. జీర్ణక్రియకు మేలు:

ఇందులో పీచు పదార్థం (ఫీఱఎవతీ) ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగించి, జీర్ణ వ్యవస్థను శుభ్రంగా ఉంచుతుంది. అసిడిటీ సమస్యతో బాధపడేవారికి ఇది మంచి ఔషధం.

### 4. కంటి చూపు మెరుగుపరుస్తుంది:

కర్బూజలో ఉండే విటమిన్-ూ, బీటా కెరోటిన్ కంటి చూపును మెరుగుపరచడంలో తోడ్పడతాయి. వయసు రిత్యా వచ్చే కంటి సమస్యను ఇది నివారిస్తుంది.

### 5. చర్మ సౌందర్యం:

ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని తాజాగా ఉంచుతాయి. ఇది చర్మంపై ముడతలను తగ్గించి, సహజమైన కాంతిని ఇస్తుంది.

### 6. బరువు తగ్గడం:

కర్బూజలో క్యాలరీలు చాలా తక్కువ, కానీ ఫైబర్ ఎక్కువ. ఇది తన్న తర్వాత కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తుంది. తద్వారా అనవసరమైన ఆహారం తీసుకోకుండా బరువు తగ్గడానికి సహకరిస్తుంది.

### 7. రోగనిరోధక శక్తి:

## ఇందులో ఉండే విటమిన్ - సి శరీరంలోని తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచి, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తుంది




మెట్లు ఎక్కేటప్పుడు గుండె వేగంగా కొట్టుకుంటుందా? కారణాలు ఇవే

మెట్లు ఎక్కేటప్పుడు లేదా కొద్దిదూరం నడిచినప్పుడు గుండె వేగంగా కొట్టుకోవడం చాలా మంది సాధారణమే అనుకుంటారు. కొంతమంది ఇది గుండె సమస్య కావచ్చని అనుకుని చికిత్స కోసం వెళ్తారు. అయితే, ఇది గుండె సమస్యనా, శ్వాసకోశ సమస్యనా లేదా మానసిక ఒత్తిడి కారణమా అనే సందేహం చాలామందికి ఉంటుంది. గుండె స్పందన ఎందుకు పెరుగుతుంది? ఎప్పుడు జాగ్రత్త పడాలి? నిపుణులు ఏమి చెబుతున్నారో చూద్దాం..

ఆరోగ్య నిపుణుల ప్రకారం, మెట్లు ఎక్కేటప్పుడు గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం గుండె సమస్యకు సంకేతం కావచ్చు. గుండెలో ఉన్న రక్తనాళాలు మూసుకుపోతే గుండెకు తగినంత ఆక్సిజన్ అందదు. అప్పుడు గుండె ఎక్కువగా పని చేయాల్సి వస్తుంది. దాంతో గుండె స్పందన వేగంగా పెరుగుతుంది. శ్వాస తీసుకోవడం కష్టంగా అనిపిస్తుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది.

### మానసిక ఒత్తిడి

కొన్నిసార్లు ఆందోళన లేదా మానసిక ఒత్తిడి కూడా గుండె స్పందన వేగంగా పెరగడానికి కారణం అవుతుంది. ఉదాహరణకు, ఎక్కడికైనా వెళ్లే ముందు భయం ఉండటం, ఆఫీస్ మీటింగ్ ముందు టెన్షన్ పడటం లేదా ఏదైనా విషయంపై ఎక్కువగా ఆందోళన పడటం వల్ల కూడా గుండె వేగంగా కొట్టుకోవచ్చు. అలాంటి పరిస్థితుల్లో మానసిక వైద్యులను సంప్రదించడం మంచిది.

### హిమోగ్లోబిన్ తక్కువ ఉండటం

కొన్ని సందర్భాల్లో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండటం (రక్తహీనత) వల్ల కూడా గుండె స్పందన పెరగవచ్చు. అదేవిధంగా థైరాయిడ్ సమస్యలు ఉన్నప్పుడు కూడా గుండె వేగంగా కొట్టుకోవడం జరుగుతుంది. ఈ సమస్యలు ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయి.

### జాగ్రత్తలు

ఈ సమస్యలను తగ్గించుకోవాలంటే కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం అవసరం.ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వాకింగ్ లేదా వ్యాయామం చేయాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. ఈ అలవాట్లు పాటిస్తే గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు.

## ట్రంప్ మెడకు లైంగిక వేధింపుల కేసు

- దోషిగా తేల్చిన అమెరికా ఫెడరల్ కోర్టు
- కాలమిస్టు జీన్ క్యారల్‌కు 5 మిలియన్ డాలర్లు చెల్లించాలని ఆదేశం



వాషింగ్టన్,జూలై9 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మరో న్యాయపరమైన ఎదురుదెబ్బ తగిలింది. లైంగిక వేధింపుల కేసులో ట్రంప్‌ను అమెరికా ఫెడరల్ కోర్టు దోషిగా తేల్చింది. రచయిత్రి, మాజీ కాలమిస్టు జీన్ క్యారల్‌కు 5 మిలియన్ అమెరికన్ డాలర్లు అంటే దాదాపు రూ.47 కోట్లు చెల్లించాలని అమెరికా ఫెడరల్ కోర్టు ఆదేశించింది. 2023లో విచారణ జరిపిన జ్యూరీ, ట్రంప్ లైంగిక దాడికి పాల్పడినట్లు, అనంతరం క్యారల్ పరువును దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసినట్లు తేల్చింది. దీంతో 5 మిలియన్ డాలర్ల పరిహారం చెల్లించాలని అప్పుడే తీర్పు వెలువరించింది. లైంగిక దాడికి గాను 2 మిలియన్ డాలర్లు, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలకు గాను 3 మిలియన్ డాలర్లు నష్టపరిహారం చెల్లించాలని ఆదేశిస్తూ మే 2023లో కోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై ట్రంప్ చేసిన అప్పీలును విచారించడానికి గత వారం అమెరికా సుప్రీంకోర్టు నిరాకరించింది. 1996లో న్యూయార్క్‌లోని ఒక డిపార్ట్‌మెంట్ స్టోర్‌లోని డ్రెస్సింగ్ రూమ్‌లో తనపై ట్రంప్ లైంగిక దాడి చేశారని క్యారల్ ఆరోపించారు. ఆ విషయాన్ని 2019లో ప్రచురితమైన ఓ పుస్తకంలో క్యారల్ రాశారు. ఆ ఆరోపణలు పూర్తిగా కల్పితమని, క్యారల్ ఒక పిచ్చిదని ట్రంప్ కొట్టిపడేశారు. కాగా, ఇది ట్రంప్‌నకు సంబంధించిన ఏకైక సివిల్ కేసు కాదు. 2024లో పరువు నష్టం కేసులో క్యారల్‌కు అదనంగా 83.3 మిలియన్ డాలర్లు చెల్లించాలని మరో జ్యూరీ తీర్పు ఇచ్చింది. ఆ కేసు కూడా ప్రస్తుతం న్యాయపరమైన ప్రక్రియలో కొనసాగుతోంది.

## మరోమారు కలవర పెడుతున్న కోవిడ్

- రాజంపేటకు చెందిన వ్యక్తి కోవిడ్‌తో మృతి
- అప్రమత్తం అయిన వైద్యారోగ్య శాఖ

తిరుపతి,జూలై9 కోవిడ్ మరోమారు కలవర పెడుతోంది. కడప జిల్లా రాజంపేటకు చెందిన ఒక వ్యక్తి(52) కోవిడ్ కారణంగా చనిపోవడంతో వైద్యశాఖ అప్రమత్తమైంది. అన్ని జిల్లాల్లో ఆరా తీయగా కడప, తిరుపతి జిల్లాల్లో 5 కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదైనట్లు గుర్తించింది. దీంతో మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (డీఎంఈ) రాష్ట్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు లేఖలు రాశారు. కోవిడ్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఆస్పత్రుల్లో అందుబాటులో ఉన్న ఐసోలేషన్ బెడ్లు, ఐసీయూ పడకలు, ఆక్సిజన్ సౌకర్యం, వెంటిలేటర్లు, మందులు, ర్యాపిడ్ కిట్లు, అంబులెన్స్ వంటి వైద్య సిబ్బంది వివరాలతో నివేదిక పంపాలని ఆదేశించారు. ఇటీవల నమోదైన కేసుల నేపథ్యంలో అవసరమైతే వెంటనే చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారులకు సూచించినట్లు సమాచారం.కడప జిల్లా రాజంపేటకు చెందిన ఒక వ్యక్తి (52) తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ గత నెల 24న వేలూరు సీఎంసీలో చికిత్స నిమిత్తం చేరారు. నిమోనియా వ్యాధిని గుర్తించారు. అనుమానంతో కోవిడ్ పరీక్ష చేయగా 26వ తేదీ పాజిటివ్ వచ్చింది. చికిత్స పొందుతూ 28న మృతిచెందడంతో వైద్యశాఖ అప్రమత్త మైంది. కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదైన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని డీఎంఈ ఆదేశించారు. రుయాలో కోవిడ్ ఐసోలేషన్ వార్డు ఏర్పాటుచేశాం. కోవిడ్ టెస్ట్ కిట్లు, సిబ్బంది, అవసరమైన మందులతో సిద్ధంగా ఉన్నాం. రుయాలో ఇప్పటివరకు ఎలాంటి కేసులు నమోదుకాలేదు. ప్రస్తుతం నమోదైన కేసుల్లో తీవ్రమైన లక్షణాలు లేవని, అయినప్పటికీ అప్రమత్తంగా ఉండాలని భావిస్తున్నాం. కరోనాతో గతంలో లాగా భయపడాల్సిన పనిలేదు. వాతావరణంలో మార్పుల కారణంగా రోగనిరోధక శక్తి తగ్గినవారు అశ్రద్ధ చేయకూడదు. జ్వరం, దగ్గు, గొంతునొప్పి వంటి లక్షణాలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. వృద్ధులు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

## స్థిరంగా బంగారం ధరలు



హైదరాబాద్,జూలై9 :అంతర్జాతీయ భౌగోళిక కారణాల నేపథ్యంలో బంగారం ధరలు క్రమంగా తగ్గుదల నమోదు చేస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,43,120గా ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,31,190గా ఉంది.మరోవైపు వెండి ధరల్లో కూడా స్వల్ప తగ్గుదల నమోదైంది. కిలోకు వంద రూపాయల మేర తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడల్లో కిలో వెండి ధర రూ.2,44,900గా ఉంది.

## మందల సామేలుకు వ్యతిరేకం కాదు

ఇద్దరం కూడా కాంగ్రెస్ కార్యకర్తల సపోర్ట్‌తో గెలిచాం
పార్టీ నియామకాల అంశాన్ని పిసిసి దృష్టికి తీసుకెళ్లా
భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,జూలై9 మందుల సామేలుకు నేను వ్యతిరేకం కాదు..ఆయన తీసుకున్న నిర్ణయాలను కూడా వ్యతిరేకించడం లేదు..ఇద్దరం కూడా కాంగ్రెస్ కార్యకర్తల సపోర్ట్‌తో గెలిచాం. పార్టీ నియామకాల అంశాన్ని పిసిసి దృష్టికి తీసుకెళ్లానని, భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిణామాలపై చామల కిరణ్ రెడ్డి స్పందించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచించారు. గురువారం ఎంపీ చామల మీడియాతో మాట్లాడుతూ.. తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య మనస్పర్థలు వచ్చినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. ఎమ్మెల్యే మందుల సామేల్‌కు, ఎంపీగా తనకు ఎలాంటి పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ లేదని, అయినా కాంగ్రెస్ కార్యకర్తలు అక్కున చేర్చుకుని గెలిపించారన్నారు. 'నేను ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వ్యతిరేకం కాదు. నేను తుంగతుర్తి నియోజకవర్గంలో మండల అధ్యక్ష పదవికి, పీఏసీఎస్ చైర్మన్ పదవికి, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ప్రమోట్ చేయలేదు. కార్యకర్తల అభిప్రాయం మేరకు ఎవరిని కోరుకుంటే వారికే పదవులు ఇవ్వమని మందుల సామేల్‌తో చెప్పాను. మందుల సామేల్ తీసుకునే నిర్ణయానికి నేను వ్యతిరేకం కాదు.

# గందరగోళంలో వ్యవసాయం



న్యూఢిల్లీ,జూలై9 ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఆందోళన మరింత ఎక్కువయ్యింది. తాగు,సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడబోతున్నాయి. ఈయేడు సాగు సాగదమెలా అన్న ఆందోళనలో రైతులు ఉన్నారు. జులై మధ్యలోకి వచ్చినగా గట్టి వర్షాలు లేవు. దీంతో వరిసాగు సాగదని రైతులే చెబుతున్నారు. నారు ఎండిపోతోంది. మహారాష్ట్రలో కురిసిన వర్షాలకు గోదావరిలో కొత్తో గొప్పో నీళ్లు వస్తున్నాయి తప్ప, కృష్ణా పివాహక పూర్తిగా ఎండిపోయినట్లే. ఇప్పటికే వ్యవసాయ రంగం ఎన్నో సవాళ్లతో సతమతమవుతోంది. దేశానికి అన్నం పెట్టే రైతు అనేక సమస్యలమధ్య జీవన పోరాటం సాగిస్తున్నాడు. ప్రకృతి వైపరీత్యాలు, పెరు గుతున్న పెట్టుబడులు, నకిలీ విత్తనాల మోసం, ఎరువుల కొరత, పంటలకు మద్దతు దక్కకపోవడం వంటి సమస్యలు రైతుల ఆర్థిక స్థితిని మరింత దెబ్బతీస్తున్నాయి. రైతుకు ప్రకృతి శాపంగా మారుతోంది. ఒకవైపు కరవు, మరోవైపు అకాల వర్షాలు, వరదలు, వడగండ్ల వానల కారణంగా పంటలు నాశనమవుతున్నాయని అనుకుంటే ఇప్పుడు ఎల్‌నినో వాతావరణ మార్పుల ప్రభావంతో పంటల సాగు అనిశ్చితంగా మారింది. రైతు ఎంత కష్టపడి పంట పండించినా ప్రకృతి వైపరీత్యాలు అతని ఆశలను ఆవిరి చేస్తున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభ మైన వ్యవసాయరంగం ప్రస్తుతం అనేక సవాళ్లతో కొట్టు మిట్టాడుతోంది. ప్రకృతి వైపరీత్యాల నుండి మొదలై మార్కెట్ మాయాజాలం వరకు ప్రతి ఒక్కటి రైతును అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. రైతు పెట్టుబడి పెట్టే కాలం నుండి పంట చేతికి వచ్చే వరకు అంతా ప్రకృతి చేతుల్లోనే ఉంటుంది. వాతావరణ మార్పుల వల్ల ఒక ఏడాది తీవ్రమైన కరువు ఏర్పడితే, మరో ఏడాది అకాల వర్షాలు, తు ఫానులు, వరదలు పంటలను ముంచెత్తుతున్నాయి. చేతికి వచ్చిన పంట కళ్లముందే నీటిపాలు కావడం తో రైతులకు కోలుకోలేని దెబ్బతగులుతోంది. ఎల్‌నినో తట్టుకునేలా రైతులకు అత్యవసర సాయానికి ప్రభుత్వాలు రంగంలోకి దిగాలి. ఇకపోతే వ్యవసాయంలో పెట్టు బడులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు భారీగా పెరిగాయి. పంటదిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడం, మార్కెట్లో గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు. దీంతో అప్పులు చేయడం తప్ప రైతుకు మరో మార్గం కనిపించడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. ధాన్యం కొంటారన్న గ్యారెంటీ లేదు. దీనికితోడు నకిలీ విత్తనాల సమస్య రైతులను తీవ్రంగా వేధిస్తోంది. అధిక దిగుబడి వస్తుందని నమ్మించి విక్రయించే నకిలీ విత్త నాల వల్ల మొలక శాతం తగ్గిపోవడం, పంటలు దెబ్బతిన డంతో రైతు కుదేలవుతున్నాడు. మరోవైపు ఎరువుల కొరత రైతులకు తలనొప్పిగా మారింది. సీజన్ సమయంలో ఎరు వుల కోసం గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరి స్థితి ఏర్పడుతోంది. అవసరమైన సమయంలో ఎరువులు అందకపోవడంతో పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతోంది. నేడు వ్యవసాయం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారింది. కూలీల ఖర్చులు, ట్రాక్టర్ల అద్దెలు, డీజిల్ ధరలు, విత్తనాలు, ఎరువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెట్టుబడి రెట్టింపవుతున్నా దానికి తగ్గట్టుగా పంటకు మద్దతుధర లభించడం లేదు. మార్కెట్ల లో దళారుల వ్యవస్థ, సిండికేట్లుగా మారిన వ్యాపారులు రైతు శ్రమను దోచుకుంటున్నారు. ఎంతో కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి రైతుది. పెట్టుబడులు పెరిగి, పంట చేతికిరాక, వచ్చిన పంటకు సరైన ధర దక్కకపోయేసరికి రైతు పూర్తిగా అప్పుల్లో మునిగిపోతాడు. బ్యాంకుల నుండి రుణాలు దొరకని చిన్న, సన్న కారు రైతులు గ్రామీణ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తారు. వారు విధించే చక్రవడ్డీలు చెల్లించలేక, తెచ్చిన అప్పులు తీరే మార్గం కనిపించక సమాజంలో గౌరవం కోల్పోతామనే భయంతో ఎంతో మంది రైతులు పురుగుల మందుతాగి తనువు చాలిస్తున్నారు. ఇంకొందరు ఉరివేసుకుని బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. రుణాల విధానం సక్రమంగా లేకపోవడంతో బ్యాంకులతో పాటు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులు తీసుకుంటున్నారు. పంట నష్టాలు, ఆదాయం లేక పోవడం వల్ల అప్పులు తీర్చలేక మానసిక ఒత్తిడికి గురవు తున్నారు. మనోవేదనతో కొంతమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతూ వారి కుటుంబాలను రోడ్డు పాల్జేస్తున్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభంనుంచి గట్టెక్కించా లంటే ప్రభుత్వాలు రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి. న కిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకో వాలి. ఎరువుల సరఫరాను సకాలంలో అందుబాటులో ఉంచాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలి. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అమలు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకైన వ్య వసాయరంగం బలోపేతం కావాలంటే రైతు బాగుండాలి. రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి మూలాధారం అనే విషయాన్ని పాలకులు గుర్తించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎల్‌నినో నుంచి గట్టెక్కేందుకు తగిన వ్యవసాయ ప్రణాళికలు అమలు చేయాలి.

# తాడిచర్ల-2 కేటాయింపు కిషన్ రెడ్డి కృషి ఫలితమే

**యూపిఎ హయాంలో కేటాయింపు అవాస్తవం**

**భట్టి వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి ఎమ్మెల్యే పాయల శంకర్**



న్యూఢిల్లీ,జూలై9 తాడిచర్ల-2 గని కేటాయింపు పూర్తిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషి ఫలితమేనని ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్అన్నారు.యూపీఏ-2 ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ తాడిచర్ల-2 బొగ్గు గనిని సింగరేణికి కేటాయించలేకపోయిందని విమర్శించారు. సింగరేణికి మోసం చేశారని భట్టి విక్రమార్కను ప్రశ్నించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ బిడ్డగా, సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోదీని ఒప్పించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ గనిని సింగరేణికి కేటాయింపునకు కృషి చేశారని పేర్కొన్నారు. తాడిచర్ల గని కేటాయింపును సింగరేణి కార్మిక సంఘాలు స్వాగతిస్తూ ప్రధాని మోదీ, కిషన్ రెడ్డికి పాలాభిషేకాలు చేస్తున్నాయని తెలిపారు. కార్మికుల్లో వ్యక్తమవుతున్న ఆనందాన్ని, బీజేపీకి వస్తున్న ప్రజాదరణను కాంగ్రెస్ సహించకలేకపోతోందన్నారు. సింగరేణి ఆర్థిక పరిస్థితిపై కూడా పాయల శంకర్ తీవ్ర విమర్శలు చేశారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిపై రూ.32 వేల కోట్ల బకాయిలు మోపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో రూ.22 వేల కోట్ల బకాయిలు పెట్టిందని అన్నారు. మొత్తం రూ.55 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులు ఈ రెండు పార్టీల నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బకాయిలను ఎప్పుడు, ఎలా చెల్లిస్తుందో స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామని తెలిపారు. సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉందని, సంస్థ వ్యవహారాల్లో కేంద్రం మరింత చురుకుగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తన 51 శాతం వాటా పేరుతో సింగరేణి నిధులను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. బంగారు గనిలాంటి సింగరేణిని చీకట్లోకి నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసి కేంద్రం పూర్తి స్థాయిలో జోక్యం చేసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాల తో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు.

## సింగరేణిని నిర్వీర్యం చేస్తున్న బిజెపి, కాంగ్రెస్‌లు

**సింగరేణి ఆరోపణలపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోదు**

**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేతలు కొప్పుల, బాల్క సుమన్ విమర్శలు**

హైదరాబాద్,జూలై9 సింగరేణిలో రాష్ట్రప్రభుత్వం వాటా 51 శాతం.. కేంద్ర ప్రభుత్వ వాటా 49 శాతం ఉందని.. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగరేణిని నిర్వీర్యం చేస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో సింగరేణిని లాభాల బాట పట్టించాం.. సింగరేణిలో కారుణ్య నియామకాలను కేసీఆర్ ఇచ్చారు.. జీవో 76 క్రింద వేలాది కుటుంబాలకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో కేసీఆర్ కృషి ఉంది. గనుల వేలానికి సంబంధించిన ఎంఎంటీఆర్ బిల్లును నేను ఎంపీగా వ్యతిరేకించా..బీఆర్ఎస్ ఆ చట్టానికి వ్యతిరేకంగా లోక్‌సభ నుంచి వాకౌట్ చేసింది.. సింగరేణిని వేలం పాట ద్వారా సింగరేణి నష్టపోతుందని ఆనాడే రాజ్యసభలో మా పార్టీ తరపున ఆనాడు కేశవరావు మాట్లాడిండు. సింగరేణి బొగ్గు బావులను వేలం వేయొద్దని ప్రధాని మోడీకి కేసీఆర్ లేఖ రాశారు. కేసీఆర్ నాయకత్వంలో సింగరేణిని సిరుల గనిగా ఉంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత సింగరేణిలో కుంభకోణాలకు అడ్డాగా మారిపోయిందని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ తో టెండర్ లో కుంభకోణం చేశారు. 42 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు 16 వందల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని బాల్క సుమన్ అన్నారు. కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో సింగరేణిలో మొత్తం 16 వేల కోట్ల కుంభ కోణాలు జరిగాయన్నారు. మా నాయకుడు హరీష్ రావు బొగ్గు నిల్వల చూసేందుకు వెళ్తే పోలీసులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ వచ్చిన తరువాత సింగరేణిలో డీజిల్ కుంభకోణానికి తెరలేపారు. పంపకాల విషయంలో ముఖ్యమంత్రి మంత్రుల మధ్య పంచాయతీ రావడంతో ,ఆ తర్వాత నైని బొగ్గు బ్లాక్ టెండర్ ను రద్దు చేశారు .బడే బాయ్, చోటే బాయ్ మధ్యలో మిడిల్ బాయ్ కిషన్ రెడ్డి .అందరు కలిసి సింగరేణిని ముంచుతున్నారని ఫైర్ అయ్యారు. తాడిచర్ల బొగ్గు బ్లాక్ 2ను సాధించామని బీజేపీ, కాంగ్రెస్ గొప్పలు చెప్పుకుంటున్నారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగితే ఆగమేఘాల మీద కేంద్ర బృందాన్ని పంపారు. సింగరేణిలో జరుగుతున్న కుంభకోణాలపై కేంద్ర బృందం ఎందుకు రావడం లేదు. ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి సింగరేణిలో వందల కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడుతున్నారు.

ఆధారాలతో సహా మా నాయకుడు హరీష్ రావు సింగరేణి కుంభకోణం బయటపెడితే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డి బాయి బాయి అందుకే సింగరేణిలో కుంభకోణాలకు పాల్పడుతున్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతి కిషన్ రెడ్డికి ఎందుకు కనిపించడం లేదు. అన్ని ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులను సింగరేణి సంస్థకే అప్పగించాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఓపెన్ కాస్ట్ బొగ్గు బ్లాక్ లను నామినేషన్ పద్ధతిలో సింగరేణికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.

# వర్షంలో 12 గంటలపాటు ఏకబిగిన చిరు షూటింగ్

## మైసా కోసం అండర్ వాటర్‌లో రష్మిక సాహసం

ప్రేక్షకులను అలరించడం కోసం నటీనటులు ఎంత కష్టాన్నైనా భరిస్తారు. పాత్ర కోసం ఎంత రిస్క్ అయినా తీసుకుంటారు. ప్రస్తుతం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో చిరంజీవి హీరోగా రానున్న మెగా 158 ఒకటైతే.. రష్మిక ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న 'మైసా' మరొకటి. ఈ చిత్రాల కోసం అటు చిరు.. ఇటు రష్మిక ఎంతో కష్టపడుతున్నారు. తాజాగా ఈ రెండు సినిమాల అప్‌డేట్స్‌ను ఆయా చిత్రబృందాలు పంచుకున్నాయి. మెగా 158లో వర్షంలో సీక్వెన్స్ కోసం చిరంజీవి 12 గంటలు ఏకధాటిగా షూటింగ్ చేయగా.. 'మైసా' కోసం రష్మిక అండర్ వాటర్ సీక్వెన్స్‌ను పూర్తి చేశారు. చిరంజీవి హీరోగా బాబీ దర్శకత్వంలో మెగా158 (వర్కింగ్ టైటిల్) తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన ఓ భారీ సెట్‌లో యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఉదయం 4 గంటలకు వ్యాయామంతో తన రోజును ప్రారంభించే చిరంజీవి నిబద్ధత చూసి మా చిత్రబృందం ఆశ్చర్యపోయింది. అత్యంత కఠినమైన యాక్షన్ సన్నివేశాలను షూట్ చేయడం కోసం 12 గంటలు పట్టింది. వర్షంలో ఉండే ఈ సన్నివేశాన్ని చిరు ఎంతో కష్టపడి పూర్తి చేశారు. అందుకే ఆయన మెగాస్టార్ అయ్యారు అని టీమ్ పోస్ట్ చేసింది.'మైసా' కోసం మునుపెన్నడూ లేనివిధంగా రష్మిక శ్రమిస్తున్నారని దర్శకుడు రవీంద్ర పుల్లె తెలిపిన విషయం తెలిసిందే. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతోన్న ఈ చిత్రంలో ఆమె.. గోండు తెగకు చెందిన మహిళగా కనిపించనున్నారు. ఈ సినిమా కోసం సవాలుతో కూడిన స్టంట్స్ చేసిన నటి.. తాజాగా అండర్ వాటర్ సీక్వెన్స్‌ను పూర్తి చేశారు. సినిమాలో ఈ సన్నివేశం చాలా ఆసక్తిగా ఉంటుందని టీమ్ వెల్లడించింది. ఈ చిత్రం కోసం అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ కెచా ఖంపక్డీ ఆధ్వర్యంలో రష్మిక శిక్షణ పొందారు.






# నేడు విడుదలవుతున్న ..లెనిన్







### మరికొన్న డబ్బింగ్ మూవీలు కూడా సందడి

ఈ నెల రెండో శుక్రవారం బాక్సాఫీస్ వద్ద సరికొత్త చిత్రాల సందడి నెలకొనబోతోంది. ఈ వారం టాలీవుడ్ నుంచి అఖిల్ అక్కినేని మోస్ట్ అవేటెడ్ యాక్షన్ డ్రామా 'లెనిన్' నేరుగా థియేటర్లలోకి వస్తుండగా, దీనికి పోటీగా భారీ సంఖ్యలో డబ్బింగ్ సినిమాలు కూడా రేసులో నిలిచాయి. ఇక వైవిధ్యమైన కథాంశాలతో, విభిన్న జోనర్లలో ప్రేక్షకులను అలరించేందుకు ఆసక్తికరమైన చిత్రాలు విడుదలవుతున్నాయి. అఖిల్ అక్కినేని కెరీర్‌లోనే అత్యంత రగ్గడ్ లుక్‌లో కనిపించనున్న యాక్షన్ డ్రామా 'లెనిన్'. మురళి కిషోర్ అబ్బురు దర్శకత్వంలో రాయలసీమ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. ఒక అందమైన ప్రేమకథ హింసాత్మక మలుపులు తిరిగితే ఎలా ఉంటుందనే కథాంశంతో వస్తున్న ఈ సినిమాను నాగార్జున అక్కినేని, సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. థమన్ ఎస్ దీనికి సంగీతం అందించారు. ఇకపోతే మైథాలజీ మరియు యాక్షన్ ఎలిమెంట్స్‌తో వస్తోన్న చిత్రం 'వాసుదేవ సుతం'. పూరీ జగన్నాథ ఆలయంలో దాగి ఉన్న ఒక పవిత్రమైన శక్తిని రక్షించడానికి ఒక యువకుడు చేసే పోరాటమే ఈ సినిమా కథ. మాస్టర్ మహేంద్రన్, అంబికా వాణి, సుమేధా బజాజ్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి వైకుంఠ్ బోను దర్శకత్వం వహించగా, మణిశర్మ సంగీతాన్ని సమకూర్చారు. ఇకపోతే మలయాళంలో విడుదలై తెలుగులో రాబోతున్న సస్పెన్స్ థ్రిల్లర్ 'ఐ, నోబడీ'. నిసామ్ బషీర్ దర్శకత్వంలో పృథ్వీరాజ్ సుకుమారన్, పార్వతి తిరువోతు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం, ఒక భారీ బ్యాంక్ దోపిడీ కేసులో అన్యాయంగా ఇరుక్కున్న ఒక సాధారణ వ్యక్తి తన నిర్దోషిత్వాన్ని ఎలా నిరూపించు కున్నాడు అనే కథతో సాగుతుంది. తమిళ రొమాంటిక్ కామెడీ చిత్రం 'లవ్ ఓ లవ్' కూడా నేడు తెలుగు ప్రేక్షకులను పలకరించనుంది. మహేష్ రాజేంద్రన్ దర్శకత్వంలో పవిష్ నారాయణన్, నాగ దుర్గ, ఆదిత్య కతిర్ నటించిన ఈ సినిమా, అప్పుల్లో మునిగిపోయిన ఒక యువకుడి ప్రేమకథ చుట్టూ తిరుగుతుంది. ఇందులో ప్రముఖ దర్శకులు సెల్వరాఘవన్, కె. ఎస్. రవికుమార్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రేమ, బ్రేకప్ మరియు గుండె లోతుల్లోని భావాల సమాహారంగా వస్తోన్న భావోద్వేగభరిత చిత్రం 'హృదయం మురళి'. అథర్వ మురళి, ప్రీతి ముకుందన్ జంటగా ఆకాష్ భాస్కరన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో కాయాదు లోహర్, నిహారిక ఎన్.ఎమ్ ఇతర పాత్రలు పోషించారు. తమిళంలో 'ఇదయం మురళి'గా, తెలుగులో 'హృదయం మురళి'గా ఈ సినిమా రిలీజ్ కానుంది. బాలీవుడ్ నుంచి నవ్వుల పండగను తీసుకురావడానికి 'ధమాల్ 4' వస్తోంది. ఇంద్ర కుమార్ దర్శకత్వంలో అజయ్ దేవగన్, రితీష్ దేశ్‌ముఖ్, అర్షద్ వార్సి, జావేద్ జాఫేరి, సంజయ్ మిశ్రా, రవి కిషన్ కలయికలో వస్తోన్న ఈ క్రేజీ కామెడీ ఎంటర్‌టైనర్ ప్రేక్షకులను నవ్వించడానికి సిద్ధమైంది. ఇలా విభిన్నమైన జోనర్లతో, భారీ సంఖ్యలో డబ్బింగ్ సినిమాలతో ఈ శుక్రవారం బాక్సాఫీస్ కళకళలాడబోతోంది.

# జన నాయగన్ విడుదలకు సిద్ధం





విజయ్ 'జన నాయగన్' కోసం అభిమానులు ఎన్నో నెలల నుంచి ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. సెన్సార్ సర్టిఫికెట్ ఆలస్యం కారణంగా నిలిచిపోయిన ఈ చిత్రం.. ఈ నెలలోనే విడుదల కావడం దాదాపు ఖాయంగానే కన్పిస్తోంది. దీనిపై కెనడా డిస్ట్రిబ్యూటర్ హింట్ ఇవ్వడంతో మరోసారి విడుదల తేదీపై చర్చ మొదలైంది. కెనడాకు చెందిన ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ యార్క్ సినిమాస్ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ చేసింది. 'ఎట్టకేలకు మన దళపతి విజయ్ 'జన నాయగన్' సినిమాతో వెండితెరపై మెరిసేందుకు సిద్ధమయ్యారు. జులై 24 నుంచి కెనడాలో యార్క్ సినిమాస్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేస్తోంది' అంటూ ఓ పోస్టర్ పంచుకుంది. త్వరలోనే టికెట్ బుకింగ్స్ కూడా ఓపెన్ అవుతాయని తన పోస్ట్‌లో తెలిపింది. దీంతో ఈ తేదీకి రావడం దాదాపుగా ఖాయమైనట్లు తెలుస్తోంది. ఇక, దీనికి ఒక రోజు ముందుగానే భారత్‌లోనూ విడుదలయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. సెన్సార్ బోర్డు సూచించిన మార్పులకు చిత్రబృందం అంగీకరించింది. రెండు రోజుల్లో సెన్సార్ సర్టిఫికెట్ వస్తుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పనులు పూర్తికాగానే చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనుంది. ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లకు జులై 24 విడుదలకు సిద్ధంగా ఉండాలని ఇప్పటికే సమాచారం అందినట్లు తెలుస్తోంది

## మరో సస్పెన్స్ థ్రిల్లర్... వదల





సీనియర్ నటుడు జగపతిబాబు ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న సైకలాజికల్ థ్రిల్లర్ 'వదల' విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకుడు అకెళ్ల వి. కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం ఈ నెల 17వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుండగా, ప్రస్తుతం చిత్ర బృందం ప్రమోషన్లను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై ఒక్కసారిగా అంచనాలను పెంచేసింది. ఈ చిత్రంలో లయ కథానాయికగా నటించగా, హృతిక శ్రీనివాస్ అత్యంత కీలక పాత్రలో కనిపించనున్నారు. కిషోర్ నాయుడు చిరుమామిళ్ల, తమ్మారెడ్డి భరద్వాజ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ట్రైలర్‌ను గమనిస్తే, మొదట ఒక సాధారణ కుటుంబ కథలా సినిమా ప్రారంభమవుతుంది. ఇరవై ఏళ్లుగా సంతోషకరమైన దాంపత్య జీవితాన్ని గడుపుతున్న దంపతులుగా జగపతిబాబు, లయ కనిపిస్తారు. ఒకరిపై ఒకరికి అపారమైన ప్రేమ, ఆప్యాయతతో జీవిస్తున్న వారి జీవితంలోకి అనూహ్యంగా ఓ యువతి ప్రవేశించడం కథను పూర్తిగా మలుపుతిప్పుతుంది. పక్కింటికి వచ్చిన ఆ యువతి జగపతిబాబు పాత్రపై ప్రమాదకరమైన స్థాయిలో మోజు పెంచుకోవడం, క్రమంగా అది వ్యామోహంగా మారడం ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. అదే సమయంలో లయ పాత్రకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపులు రావడం, కుటుంబంపై ముప్పు పెరగడం కథలోని సస్పెన్స్‌ను మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో కుటుంబాన్ని కాపాడుకోవడానికి పోరాడే వ్యక్తిగా జగపతిబాబు కనిపిస్తున్నారు. కుటుంబ బాధ్యతలు, అనుకోని ప్రమాదం మధ్య చిక్కుకున్న వ్యక్తి పాత్రలో ఆయన నటన ట్రైలర్‌లోనే ఆకట్టుకుంటోంది. లయ కూడా సహజమైన నటనతో కుటుంబ భావోద్వేగాలను బలంగా ఆవిష్కరించినట్లు కనిపిస్తోంది. మరోవైపు హృతిక శ్రీనివాస్ పోషించిన పాత్ర ట్రైలర్‌కే ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆమె హావభావాలు, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. దర్శకుడు అకెళ్ల వి. కృష్ణ మరోసారి థ్రిల్లర్ జానర్‌పై తన పట్టు చూపించినట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. కథలో ఎక్కడా సస్పెన్స్ తగ్గకుండా, అదే సమయంలో కుటుంబ భావోద్వేగాలను కూడా సమతుల్యంగా చూపించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆ యువతి అసలు ఉద్దేశం ఏమిటి? ఆమె జగపతిబాబు జీవితంలోకి ఎందుకు వచ్చింది? ఈ సంఘటనల వెనుక అసలు నిజం ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలనే ఆసక్తిని ట్రైలర్ చివరి వరకు కొనసాగిస్తుంది. ఈ చిత్రానికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్ చోటా కె. నాయుడు అందించిన విజువల్స్ థ్రిల్లర్ మూడ్‌ను మరింత బలపరిచాయి. డార్క్ టోన్స్, విజువల్ ఫ్రేమింగ్ కథలోని ఉత్కంఠను పెంచేలా ఉన్నాయి. సంగీత దర్శకుడు కార్తీక్ కోడకండ్ల అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రతి సన్నివేశానికి అదనపు థ్రిల్‌ను జోడించింది.

## భారీ బడ్జెట్ చిత్రంగా టాక్సిస్





కేజీఎఫ్' సిరీస్‌తో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన యశ్ ప్రస్తుతం నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'టాక్సిక్'. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా ప్రారంభం నుంచే భారీ అంచనాలు నెలకొల్పింది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని అత్యున్నత నిర్మాణ విలువలతో రూపొందిస్తున్నారు. సినిమా నిర్మాణ వ్యయం దాదాపు రూ.500 కోట్లకు పైగా ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. యాక్షన్, హింసాత్మక నేపథ్యం, భారీ విజువల్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన రెండు గ్లింప్స్‌తో పాటు ఒక పాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. తాజాగా ఈ సినిమా బడ్జెట్‌కు సంబంధించిన మరో ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రచారం ప్రకారం, మొత్తం బ్జడెట్‌లో దాదాపు రూ.100 కోట్లు ప్రధాన తారాగణం, దర్శకురాలు, కీలక సాంకేతిక నిపుణుల రెమ్యూనరేషన్లకే వెచ్చిస్తున్నట్లు తెలుస్తోంది. హీరో యశ్ ఈ సినిమా కోసం సుమారు రూ.50 కోట్ల పారితోషికం తీసుకుంటున్నారని, అంతేకాకుండా సినిమా లాభాల్లో కూడా వాటా ఉండేలా ఒప్పందం చేసుకున్నారని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇక చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కియారా అద్వానీకి సుమారు రూ.15 కోట్లు పారితోషికంగా అందుతున్నట్లు సమాచారం. కీలక పాత్రలో కనిపించనున్న నయనతారకు రూ.12 కోట్లు, మరో ముఖ్యమైన పాత్రలో నటిస్తున్న రుక్మిణి వసంత్‌కి రూ.3 కోట్లు ఇస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. అలాగే తారా సుతారియా, హ్యూమా ఖురేషిలకు చెరో రూ.2 కోట్ల వరకు పారితోషికం చెల్లిస్తున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌తో పాటు ఇతర కీలక సాంకేతిక నిపుణుల పారితోషికాలు కలిపితే మొత్తం రెమ్యూనరేషన్ వ్యయం రూ.100 కోట్ల మార్క్‌ను దాటే అవకాశముందని చర్చ జరుగుతోంది.



# సౌరభ్ గంగూలీకి అరుదైన గౌరవం

భారత మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీకి అరుదైన గౌరవం దక్కింది. అతడికి ప్రతిష్ఠాత్మక ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కింది. బుధవారం గంగూలీ తన 54వ పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేకమైన రోజునే ఆయనకు ఈ గౌరవం దక్కడం విశేషం. కాగా, స్కాట్లాండ్ వేదికగా జులై 8 నుంచి 11 దాకా ఐసీసీ బోర్డు మీటింగ్ జరగనుంది. ఈ సమావేశం ముగిసిన తర్వాత గంగూలీ పేరును అధికారికంగా హాల్ ఆఫ్ ఫేమ్‌లో చేర్చనున్నారు. ఈ గౌరవం దక్కడంపై గంగూలీ స్పందించాడు. ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు కల్పించడం తనకు దక్కిన గొప్ప గౌరవం అని గంగూలీ అన్నాడు. ఇందుకుగానూ ఐసీసీ బోర్డు, ఐసీసీ ఛైర్మన్ జై షాకు థాంక్స్ చెబుతూ ఎక్స్?లో ఓ పోస్టు చేశాడు. 'నన్ను హాల్ ఆఫ్ ఫేమ్?లో చేర్చినందుకు ఐసీసీ, బోర్డు ఛైర్మన్ జై షాకు





ధన్యవాదాలు. ఇది నాకు దక్కిన గొప్ప గౌరవం. ఇప్పటివరకు హాల్ ఆఫ్ ఫేమ్?లో చోటు దక్కించుకున్న భారతీయులలో నేనూ ఒకడిని కావడం, అలాగే గొప్ప వ్యక్తుల పేర్లతో పాటు నా పేరు కూడా చేరడం ఆనందంగా ఉంది' అని గంగూలీ ఎక్స్ పోస్టులో రాసుకొచ్చాడు. కాగా, ఈ ఘనత దక్కించుకున్న 12వ భారత క్రికెటర్ గంగూలీ. భారత క్రికెట్‌కు గంగూలీ 2000 నుంచి 2005 మధ్య కెప్టెన్సీగా సేవలు అందించారు. ముఖ్యంగా మ్యాచ్-ఫిక్సింగ్ సంక్షోభం తర్వాత జట్టును పునర్నిర్మించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. గంగూలీ 113 టెస్టుల్లో 7,212 పరుగులు, అలాగే 311 వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లలో 11,363 పరుగులు సాధించాడు. ఇదిలా ఉండగా, సౌరభ్ గంగూలీ పుట్టినరోజు సందర్భంగా 'దాదా: ది సౌరభ్ గంగూలీ స్టోరీ' బయోపిక్ విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది ఆ సినీ బృందం. బాలీవుడ్ కథా నాయకుడు రాజ్‌కుమార్ రావ్ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. కాగా ఈ చిత్రం వచ్చే ఏడాది మే 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. విక్రమాదిత్య దర్శకత్వం వహిస్తుండగా, లవ్ రంజన్, అంకుర్ గార్గ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా చిత్రబృందం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా రిలీజ్ చేసింది. గంగూలీ 'జెర్సీ' మూమెంట్‌ను గుర్తుచేస్తున్నట్లున్న ఈ ఫస్ట్‌లుక్‌కు నెటిజన్లు, గంగూలీ అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. నాట్‌వెస్ట్ ట్రోఫీలో భాగంగా 2002లో లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ జట్టుపై భారత్ గెలిచినప్పుడు స్టేడియం బాల్కనీలో ఉన్న గంగూలీ తన జెర్సీని విప్పి చేత్తో తిప్పుతూ సంబరాలు చేసుకున్న దృశ్యాన్ని క్రికెట్ అభిమానులు ఇప్పటికీ మరచిపోలేరు. తాజాగా విడుదలైన ఫస్ట్‌లుక్‌లో రాజ్‌కుమార్ రావ్ ఆ ఐకానిక్ మూమెంట్‌ను రీక్రియేట్ చేశారు. భారత క్రికెట్ చరిత్రలో అత్యంత చిరస్మరణీయమైన జ్ఞాపకంగా క్రీడాభిమానుల మదిలో నిలిచిపోయిన ఈ దృశ్యాన్ని గంగూలీ ఇన్‌స్టాలో పంచుకున్నారు. 'అత్యుత్తమ బహుమతి! మీరు నా కవర్ డ్రైవ్ ఆడడం చూడడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను రాజ్‌కుమార్' అనే క్యాప్షన్ పెట్టారు. యువ క్రికెటర్ నుంచి ఇండియాలో అత్యంత ప్రభావవంతమైన కెప్టెన్‌లో ఒకరిగా ఎదిగిన గంగూలీ ప్రయాణాన్ని ఈ సినిమాలో చూపిస్తున్నట్టు చిత్రవర్గాలు తెలిపాయి.

# జూనియర్ జట్టు కూడా అదే బాట



భారత క్రికెట్ అభిమానులకు మరో చేదు వార్త ఎదురైంది. సీనియర్ జట్టు వరుస ఓటములతో ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు జూనియర్ జట్టు కూడా అదే బాటలో నడిచింది. శ్రీలంక అండర్-19 జట్టుతో జరిగిన మూడు మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్‌ను భారత అండర్-19 జట్టు 1-2 తేడాతో కోల్పోయింది. సిరీస్ విజేతను నిర్ణయించే మూడో, చివరి వన్డే మ్యాచ్‌లో శ్రీలంక యువ జట్టు అద్భుత ప్రదర్శనతో భారత్‌కు గట్టి షాక్ ఇచ్చింది. చివరి బంతి వరకు అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో శ్రీలంక 1 వికెట్ తేడాతో విజయం సాధించి సిరీస్‌ను తన సొంతం చేసుకుంది. ఈ కీలకమైన చివరి మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక అండర్-19 జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుని భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. దాంతో మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 290 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారత ఇన్నింగ్స్‌లో నంబర్ త్రీ బ్యాటర్ వికే వినీత్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఆయన కేవలం 13 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 131 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోరు అందించాడు. అతనికి తోడుగా లక్ష్య రాజేష్ రాయ్‌చందానీ 61 పరుగులతో రాణించాడు. శ్రీలంక బౌలర్లలో సెథమిక సెనెవిరత్నె అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టి భారత బ్యాటింగ్‌ను కట్టడి చేశాడు. 291 రన్స్ కఠినమైన లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక జట్టు 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 291 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. లంక జట్టు గెలవడానికి ఆఖరి ఓవర్లో 11 పరుగులు కావాలి. క్రీజులో ఉన్న చమిక హీనాతిగాల మొదటి బంతిని డాట్ చేశాడు. కానీ రెండో బంతికి ఫోర్ కొట్టి టెన్షన్ తగ్గించాడు. ఆ తర్వాత మూడు మరియు నాలుగో బంతులు మళ్లీ డాట్ అవ్వడంతో భారత జట్టు విజయం ఖాయమనుకున్నారు. కానీ ఐదో బంతికి చమిక భారీ సిక్సర్ బాదడంతో మ్యాచ్ టై అయింది. ఇక ఆఖరి బంతికి 1 రన్ కావాల్సి ఉండగా, ఆయన సింగిల్ తీసి లంక జట్టుకు అపురూప విజయాన్ని అందించాడు. శ్రీలంక ఇన్నింగ్స్‌లో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన చమిక హీనాతిగాల 68 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 84 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి మ్యాచ్ విన్నర్‌గా మారాడు. ఆయనతో పాటు సెనూజ వెకునాగోడ 67 పరుగులతో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. భారత బౌలర్లలో అన్మోల్‌జీత్ సింగ్ అద్భుతంగా బౌలింగ్ చేసి 4 వికెట్లు తీసినప్పటికీ, జట్టుకు విజయాన్ని అందించలేకపోయాడు. ఈ విజయంతో శ్రీలంక జట్టు సంబరాల్లో మునిగిపోయింది. నిజానికి ఈ సిరీస్‌ను భారత్ ఎంతో ఘనంగా ప్రారంభించింది. మొదటి యూత్ వన్డే మ్యాచ్‌లో టీమిండియా 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి 1-0 ఆధిక్యంలో నిలిచింది. అయితే ఆ తర్వాత శ్రీలంక జట్టు పుంజుకుని వరుసగా తదుపరి రెండు వన్డేల్లోనూ భారత్‌ను ఓడించి సిరీస్‌ను 2-1 తో ముగించింది. వన్డే సిరీస్ ముగియడంతో, ఈ రెండు జట్ల మధ్య త్వరలోనే రెండు అనధికారిక టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఇందులోనైనా భారత్ పుంజుకుంటుందో లేదో చూడాలి.



# స్టోక్స్ రిటైర్మెంట్ వీడియోపై ఐసీసీ సీరియస్

మ్యాచ్ జరుగుతుండగా, డ్రెస్సింగ్ రూమ్‌లో రికార్డు చేసిన వీడియోను రిలీజ్ చేయడం పట్ల ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డుపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై వెంటనే వివరణ ఇవ్వాలని ఇంగ్లాండ్, వెల్స్ క్రికెట్ బోర్డును కోరింది. న్యూజిలాండ్‌తో మూడో టెస్టు జరుగుతుండగా ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఇందుకు సంబంధించిన వీడియోను ఈసీబీ విడుదల చేయడంపై వివాదం చెలరేగింది. అంతర్జాతీయ క్రికెట్‌కు హఠాత్తుగా వీడ్కోలు పలికి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశాడు బెన్ స్టోక్స్ . ట్రెంట్ బ్రిడ్జ్‌లో ఇంగ్లాండ్, న్యూజిలాండ్ మధ్య మూడో టెస్టు 4వ రోజు బెన్ స్టోక్స్ వీడ్కోలు వార్త బయటకొచ్చింది. ఆ రోజు ఆట మొదలవ్వడానికి ముందే డ్రెస్సింగ్ రూమ్‌లో స్టోక్స్ తనకు కెప్టెన్‌గా, ఆటగాడిగా ఇదే చివరి మ్యాచ్ అని సహచరులకు చెప్పాడు. అతడు తన వీడ్కోలు గురించి వెల్లడిస్తుండగా ఇంగ్లాండ్, వేల్స్ క్రికెట్ బోర్డు మీడియా బృందం ఆ దృశ్యాలను రికార్డు చేసింది. అదేరోజు టీ బ్రేక్ సమయంలో సోషల్ మీడియాలో, టీవీ ఛానెళ్లలో స్టోక్స్ రిటైర్మెంట్ వార్త వెలుగులోకి వచ్చింది. ఇక మ్యాచ్ జరుగుతుండగానే స్టోక్స్ వీడ్కోలు వీడియో బయటకు రావడంపై ఐసీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆటగాడు, మ్యాచ్ అధికారులకు సంబంధించిన (పీఎంఓఏ) నిబంధనల ప్రకారం బెన్ స్టోక్స్ ఉల్లంఘనకు పాల్పడ్డాడని, ఈసీబీ కూడా ఇందులో హద్దు మీరిందని ఐసీసీ పేర్కొంది. పీఎంఓఏ నిబంధల ప్రకారం, మ్యాచ్ సమయంలో.. డ్రెస్సింగ్ రూమ్‌లో ఇలాంటివి రికార్డు చేయకూడదు. దీన్ని అతిక్రమణగా తేల్చిన ఐసీసీ.. దీనిపై వివరణ ఇవ్వాలని ఈసీబీకి నోటీసులు పంపింది. మరోవైపు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్.. ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డుకు నోటీసులు పంపడంపై బెన్ స్టోక్స్ సెటైర్ వేశాడు. దీనిపై సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. 'అతడిపై వేటు వేయండి' అని ట్వీట్ చేశాడు. ఇక ఈ వివాదంపై ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ఇప్పటివరకు స్పందించకపోవడం గమనార్హం.



## ఐపీఎల్ పిచ్‌లపై జోఫ్రా ఆర్చర్ సంచలన కామెంట్స్



ఇటీవల టీమిండియా టీ20 జట్టుకు ఏదీ కలిసిరావడం లేదు. ఐపీఎల్ 2026 తర్వాత ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌లో 0-2తో చిత్తుగా ఓడిపోయింది. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో ఘోరంగా తడబడుతోంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి టీ20 వర్షం కారణంగా రద్దు అయింది. ఇక రెండు, మూడో మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ ఘన విజయం సాధించింది. ఫలితంగా సిరీస్‌లో 2-0తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది. ఐపీఎల్ 2026లో సత్తాచాటిన భారత బ్యాటర్లు ఈ సిరీస్‌లో విఫలం కావడం కలవరపెడుతోంది. ఇదే విషయంపై మాట్లాడిన ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ .. ఐపీఎల్‌పై సంచలన కామెంట్స్ చేశాడు.ఇటీవల ఓ ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న జోఫ్రా ఆర్చర్.. ఐపీఎల్‌లో భారత బ్యాటర్లను ఎదుర్కోవడానికి, ఇక్కడ బౌలింగ్ చేయడానికి ఉన్న తేడాను వివరించాడు. 'ఇది ఐపీఎల్ కాదు' అని అర్థం వచ్చేలా నర్మగర్భ వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్‌లో బ్యాటింగ్‌కు అనుకూలించే వికెట్లపై బౌలింగ్ చేసిన తర్వాత.. ఇంగ్లాండ్ వాతావరణంలో బౌలింగ్ చేయడం మళ్లీ తమకు నార్మల్‌గా అనిపిస్తోందని చెప్పాడు. "ఇంగ్లాండ్‌కు వచ్చాక పరిస్థితులు మళ్లీ మాకు సాధారణ స్థితికి వచ్చినట్లు అనిపిస్తోంది. ఇంగ్లాండ్‌లో మంచి లెంగ్త్‌తో నేరుగా బంతులు వేయడానికి ప్రయత్నిస్తే సరిపోతుంది. కానీ భారత్‌లో పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటాయి.

బౌండరీలు కూడా చాలా చిన్నవి. అందుకే అక్కడ బౌలర్లు చాలా చాలా జాగ్రత్తగా, కచ్చిత త్వంతో బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అలా కాదు. ఎందుకంటే ఇంగ్లాండ్‌లో బౌలర్లకు తప్పులు సరిదిద్దుకునే అవకాశం కాస్త ఎక్కువగా ఉంటుంది" అని ఆర్చర్ వ్యాఖ్యానించాడు. "ఐపీఎల్‌లో 200 రన్స్ చేసినా గెలుస్తామన్న నమ్మకం మాత్రం ఉండదు. కానీ ట్రెంట్ బ్రిడ్జ్ వికెట్‌పై 201 పరుగులు బోర్డుపై ఉన్నప్పుడు వేరేలా ఉంటుంది. మేం విజయంపై పూర్తి ధీమాగా ఉన్నామని చెప్పలేను, కానీ ఈ రన్స్ ఛేజ్ చేయాలంటే ప్రత్యర్థి జట్టులోని ఎవరో ఒకరు చాలా స్పెషల్ ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంటుంది. ఏది ఏమైనా మా బౌలర్లంతా సమష్టిగా రాణిస్తుండటం సంతోషంగా ఉంది" అని జోఫ్రా ఆర్చర్ అన్నాడు.

## టాప్ ఆర్డర్‌లోనే సంజూకు అవకాశాలు ఇవ్వాలి

### మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా టీమ్ సూచన



ఇంగ్లాండ్‌తో బ్రిస్టల్ వేదికగా జరగబోయే నాలుగో టీ20 మ్యాచ్‌కు ముందు భారత జట్టు సెలెక్షన్, బ్యాటింగ్ ఆర్డర్‌పై మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటర్ ఆకాశ్ చోప్రా తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పష్టమైన అభిప్రాయాలను పంచుకున్నారు. స్టార్ ప్లేయర్ సంజూ శాంసన్ పట్ల టీమ్ మేనేజ్‌మెంట్ ప్రవర్తిస్తున్న తీరును ఆయన తప్పుబట్టారు. జట్టులో మార్పులు చేయాల్సి వస్తే మొదట సంజూ శాంసన్‌నే పక్కన పెట్టడం లేదా బ్యాటింగ్ ఆర్డర్‌లో కిందకు నెట్టడం ఒక అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేఎల్ రాహుల్ విషయంలో కూడా ఇలాగే చేశారని, ఇప్పుడు సంజూను కూడా అదే విధంగా ట్రీట్ చేయడం ఏమాత్రం కరెక్ట్ కాదని గంభీర్, శ్రేయస్ అయ్యర్ లూప్‌కు ఆకాశ్ చోప్రా సూచించారు.మొదటి టీ20 తర్వాత గత రెండు మ్యాచ్‌లుగా సంజూ శాంసన్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కలేదు. ఓపెనర్లుగా వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మలు బరిలోకి దిగుతుండటంతో సంజూ బెంచ్‌కే పరిమితమయ్యాడు. దీనిపై ఆకాశ్ చోప్రా మాట్లాడుతూ.. "ఒకవేళ మీరు నాలుగో మ్యాచ్‌లో సంజూను జట్టులోకి తెచ్చినా, ప్రస్తుత బ్యాటింగ్ ఆర్డర్ ప్రకారం అతనిని ఎక్కడ ఆడిస్తారు? వైభవ్, అభిషేక్ ఓపెనింగ్ చేసి, ఈషాన్ కిషన్ నెంబర్ 3లో, శ్రేయస్ అయ్యర్ నెంబర్ 4లో వస్తే.. కేవలం కుడిచేతి వాటం బ్యాటర్ కావాలనే కారణంతో సంజూ శాంసన్‌ను నెంబర్ 5 పొజిషన్‌లో ఆడించడం సరైన నిర్ణయం కాదు. అసలు ఇందులో సంజూ చేసిన తప్పేంటి? జట్టులో ఎవరినైనా తీసేయాలంటే మొదట గుర్తొచ్చేది అతనే, అలాగే బ్యాటింగ్ ఆర్డర్ మార్చాలన్నా బలయ్యేది అతనే. నేను ఎప్పుడు సంజూను ఆడించినా మిడిల్ ఆర్డర్ బ్యాటర్‌గా ఆడించను, అతని కోసం ఓపెనింగ్ స్థానాన్ని ఖాళీ చేస్తాను. ఎందుకంటే అతను అక్కడే బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వగలడు" అని స్పష్టం చేశారు.గణాంకాల పరంగా చూసినా సంజూ శాంసన్‌ను టాప్ ఆర్డర్‌లోనే ఆడించాలని ఆకాశ్ చోప్రా గుర్తు చేశారు. సంజూ శాంసన్ తన కెరీర్‌లో ఆడిన 57 టీ20 అంతర్జాతీయ ఇన్నింగ్స్‌లలో కేవలం 10 సార్లు మాత్రమే నెంబర్ 5 లేదా అంతకంటే తక్కువ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఆ మ్యాచ్‌లలో అతని యావరేజ్ కేవలం 21.13 గా మాత్రమే ఉంది. మొత్తం మీద ఆ పొజిషన్‌లో అతను చేసిన పరుగులు 169 మాత్రమే. దీనిని బట్టి చూస్తే లోయర్ మిడిల్ ఆర్డర్ అనేది సంజూ శాంసన్ శైలికి సరిపోదని, అతనికి ఓపెనింగ్‌లోనే ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని ఆకాశ్ చోప్రా డిమాండ్ చేశారు.ఇదే సమయంలో జట్టు వైస్ కెప్టెన్ తిలక్ వర్మ ఫామ్‌పై వస్తున్న విమర్శలను ఆకాశ్ చోప్రా కొట్టిపారేశారు. సంజూ శాంసన్ కోసం తిలక్ వర్మను పక్కన పెట్టాల్సిన అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. "తిలక్ వర్మ మన జట్టుకు వైస్ కెప్టెన్. ఈ సిరీస్‌లో అతని ప్రదర్శన అంత ఘోరంగా ఏమీ లేదు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609